## వార్తాప్రభ - పంచాంగం

**శనివారము 29-6-2024**
1946 క్రోధి
శ్రీ క్రోధి నామ సంవత్సరం
ఉత్తరాయణం
జ్యేష్ఠ మాసం
కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు
**శనివారము, జూన్ 29, 2024**
రాహుకాలం - 09:02 నుండి 10:41 వరకు
యమగండం - 13:58 నుండి 15:37 వరకు
అమృత ఘడియలు - 05:17,
దుర్ముహూర్తం - 05:37 నుండి 07:21 వరకు
తిథి - అష్టమి 14:20 వరకు
నక్షత్రం - ఉత్తరాభాద్ర 08:49 వరకు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు : 9347993188
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఈరోజు ఉద్యోగులు కార్యాలయంలో మరింత కష్టపడాల్సి ఉంటుంది. అప్పుడే మీ పనులన్నీ పూర్తయ్యే అవకాశం ఉంది. సాయంత్రం అతిథుల రాక కారణంగా మీ ఖర్చులు పెరగొచ్చు. మరోవైపు కుటుంబ సభ్యులు ఆతిథ్యం ఇవ్వడంలో బిజీగా ఉంటారు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా బిజీగా ఉంటుటంది. ఈరోజు మీ ఆహారపు అలవాట్లపై ప్రత్యేక జాగ్రత్త వహించాలి. లేదంటే మీరు ఆరోగ్య పరమైన సమ-స్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉద్యోగులకు కార్యాలయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తాము అనుకున్న పనులన్నీ ఉదయం నుంచే పూర్తి చేస్తారు. దీంతో వీరు మంచి మూడ్ లో ఉంటారు. రాజకీయాలకు సంబంధించిన వ్యక్తులకు ఈరోజు మంచిగా ఉంటుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవాలి. లేకుంటే మీరు తరువాత నష్టాలను చవిచూడవలసి వస్తుంది. ఇది మీ ఆర్థిక పరిస్థితిపై భారం పడుతుంది. విద్యార్థులకు కళా, క్రీడా రంగాలలో ఎదురవుతున్న ఆటంకాలు తొలగిపోతాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆర్థిక పరమైన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీకు రావాల్సిన బకాయిలు తిరిగి పొందే అవకాశం ఉంది. దీంతో మీ మనసులో సంతోషంగా ఉంటుంది.మరోవైపు మీ కుటుంబంలో కొంత అశాంతి ఉంటుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆస్తి విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. ఈ సమయంలో మీరు మీ మాటలను అదుపులో ఉంచుకోవాల్సి ఉంటుంది. లేకుంటే వివాదం తీవ్రమయ్యే అవకాశం ఉంది. అయితే పెద్దల సలహాతో ఈ వివాదాన్ని పరిష్కరించుకోవచ్చు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో గౌరవం లభిస్తుంది. దీంతో మీ మనసులో ఆనందం కలుగుతుంది. కోర్టులో ఏదైనా కేసు నడుస్తుంటే అది నేటితో ముగుస్తుంది. అందులో మీరు గెలుస్తారు. స్థిరాస్తి వ్యాపారంలో లాభిస్తుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు రాజకీయాలు, సామాజిక రంగాల్లో ఎక్కువగా పాల్గొంటారు. ఈరోజు మీ శత్రు పక్షం ఈరోజు బలహీనంగా ఉంటుంది. బంధువుల నుండి డబ్బు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మీరు ఈరోజు వ్యాపారంలో మంచి అవకాశాలను పొందుతారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఖర్చుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే మీకు ఇష్టం లేకపోయినా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇది మీ బడ్జెట్‌ను కూడా పాడు చేయగలదు. ఈ సాయంత్రం నుండి రాత్రి వరకు కొద్ది దూరం ప్రయాణించే అవకాశాలు ఉన్నాయి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకుంటే ఆలోచించి తీసుకోవాలి. భవిష్యత్తులో మీకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండనివ్వండి. ఈరోజు మీకు ఏదైనా ఆఫర్ వస్తే, దానిని అంగీకరించండి, లేకుంటే భవిష్యత్తులో మీరు నష్టాలను చవిచూడాల్సి రావొచ్చు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆర్థిక పరమైన విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇతరులతో లావాదేవీలను నివారించాలి. మరోవైపు అధిక ఖర్చుల కారణంగా, మీరు ఎవరి దగ్గరైనా అప్పు తీసుకోవలసి రావొచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ జీవిత భాగస్వామి పురోగతిని చూస్తారు. దీంతో మీ మనస్సు సంతోషంగా ఉంటుంది. మీరు ఏదైనా ఆస్తిని కొనుగోలు చేయాలనుకుంటే, మీరు దానిని ఈరోజు పొందే అవకాశం ఉంది, కానీ ఖర్చులు ఎక్కువగా ఉండొచ్చు.

## ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం



**విసన్నపేట,జూన్ 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఉన్న పేద మరియు బలహీన వర్గాల కష్టాలను ముఖ్యంగా వృద్ధులు వితంతువులు అంగవైకల్యం ఉన్నవారు బలహీనులు మొదలైన వారి కష్టాలు తీర్చడానికి గౌరవప్రదమైన జీవితాన్ని పెంపొందించుకునేందుకు ఒక ప్రధాన సంక్షేమ చర్యగా ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు ఏపీ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా వృద్ధులు వికలాంగులు కల్లుగీత కార్మికులు చేనేత కార్మికులు ఒంటరి మహిళలు మత్స్యకారులు సామాజిక భద్రత పెన్షన్లను మూడు వేల నుండి నాలుగు వేల రూపాయల వరకు పెంచుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రివర్యులు కే పవన్ కళ్యాణ్ బిజెపి కూటమి పక్షాన ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానాన్ని పురస్కరించుకొని జరిగిన మూడు మాసాలకు ప్రతి మాసం 1000 రూపాయలు చొప్పున అదనంగా ప్రస్తుత 4000 పింఛన్ తో కలుపుకొని మరో 3000 వెరసి 7వేల రూపాయలు ఒకటవ తేదీన ఇంటి వద్దనే పింఛన్లు అందించేందుకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని అని విశ్వసనీయంగా తెలుస్తోంది.అదే బాటలో వికలాంగ సోదరి సోదరీమణులకు 6000,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 10,000 ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అందించేందుకు 50 కుటుంబాలకు ఒక ఉద్యోగి పింఛన్లు అందించేందుకు ఐ సి డి ఎస్, నరేగా వంటి శాఖల సహకారం కూడా తీసుకొని పింఛన్దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొదటి రోజే విధంగా కార్యాచరణ రూపొందించడం లో విజయం సాధించేందుకు తిరువూరు నియోజవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాలతో మండల పెద్దల పర్యవేక్షణలో యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకున్నట్టు తెలిసింది.

## రాష్ట్ర టిడిపి నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యువనేత తుమ్మలపల్లి అనిల్

**విస్సన్నపేట,జూన్ 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావుకు ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ ఫ్లవర్ బొకే ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసం మునయ్య ఎం ఎలియా బాబు తదితరులు పాల్గొన్నారు.



## అక్షర శిఖరం రామోజీ పేరిట జర్నలిస్టులకు అవార్డులివ్వండి!

● సీఎంకు సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు వినతి



**విజయవాడ,జూన్ 28 (వార్తాప్రభ) :** అక్షర శిఖరం, అక్షర యోధుడు దివంగత చెరుకూరి రామోజీరావు పేరిట వివిధ రంగాలకు చెందిన మీడియా జర్నలిస్టులకు అవార్డులు ప్రకటించాలని సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్ అకాడమీ ఉమ్మడి రాష్ట్ర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు, ఏపీయూడబ్ల్యూజె ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మరాజు చలపతిరావు ఓ ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. సరిగ్గా 50ఏళ్ల క్రితం విప్లవాత్మక భావాలతో ఈనాడు పత్రిక ప్రారంభించిన రామోజీరావు వేలాదిమంది యువకులకు శిక్షణ ఇచ్చి జర్నలిస్టులుగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. పత్రికా రంగం ద్వారా వివిధ రంగాల్లో ప్రజలకు ఎలా సేవలందించవచ్చో నిరూపించిన మహోన్నత వ్యక్తి అంటూ నిమ్మరాజు కొనియాడారు. ఎల్లవేళలా సమాజహితం కోరుకునే వారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రామోజీరావు సంస్మరణ సభను నిర్వహించడమే కాకుండా ఆయన పేరిట విశాఖలో చిత్రనగరి, అమరావతిలో విజ్ఞాన కేంద్రం, ఒక రహదారికి ఆయన పేరిట నామకరణం చేస్తామని ప్రకటించడం అభినందనీయమన్నారు. నేటి తరం జర్నలిస్టులు ఆయన స్ఫూర్తితో రాణించేందుకు నిష్పక్షపాత రాజకీయ, కళా, వ్యవసాయ రంగాలు, అలాగే ఈనాడు వసుంధర ప్రత్యేక పేజీ స్ఫూర్తితో మహిళా సమస్యల పట్ల పరిశోధనగాత్మక లేదా సమాజ హిత కథనాలు ప్రచురించిన, ప్రసారం చేసిన ఉత్తమ మీడియా జర్నలిస్టులకు ప్రతిఏటా రామోజీరావు పేరిట వర్ధంతి లేదా జయంతి నాడు ఆయన గౌరవార్థం రాష్ట్ర ప్రభుత్వమే అవార్డులు అందజేయాలని ఈమేరకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి చలపతిరావు లేఖ రాశారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేస్తాం..

● మండల జనసేన పార్టీ అధ్యక్షుడు యాసిన్




**విసన్నపేట,జూన్ 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గత ప్రభుత్వంలో 93 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి వర్యులు కే పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు యాసిన్ మీడియా సమావేశంలో తెలిపారు. గతంలో సమాచార హక్కు చట్టం ద్వారా సామాజిక కార్యకర్త శివ సత్యనారాయణ సమగ్ర సమాచారాన్ని తీసుకున్నారని యుద్ధ ప్రాతిపదికన శీఘ్రంగా దర్యాప్తు జరిగేందుకు శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే బాటలో గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలపై కూడా సమగ్ర దర్యాప్తు జరిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాశీ కృష్ణ కిషోర్ పట్టణ అధ్యక్షులు నందమూరి వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు నందమూరి తిరుమలరావు, సతీష్ మౌలిక సీతారామస్వామి సామాజిక కార్యకర్త బి శివ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే రాజ్యాంగానికి రక్షణ



**కాకినాడ, జూన్ 28 (వార్తాప్రభ) :** కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేసి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తుందంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారంను బీజేపీ నేతలు ఖండించారు. శుక్రవారం బీజేపీ కాకినాడ సిటీ ఇన్చార్జ్ గట్టి సత్యనారాయణ స్వగృహంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం దివంగత పిఎం ఇందిరా గాంధీ తన స్వార్థం కోసం దేశాన్ని చిమ్మ చీకట్లో నెట్టెసిందన్నారు. ఎమర్జెన్సీ పేరుతో వారికి వ్యతిరేకంగా ప్రతిపక్ష నాయకులను జైలు పాలు చేయడమే కాక పలు రకాల ఇబ్బందులు గురిచేసిందన్నారు. అటువంటి ఎమర్జెన్సీ సంగతులను నేటి యువతకు గుర్తు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రస్తుత దేశం ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నరేంద్ర మోడీ హయాంలో రూపుదిద్దుకుందన్నారు. ప్రధాని మోడీ చేస్తున్న తీరు పట్ల ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామిగా నిలిచిందన్నారు. అలాగే దేశంలో ఉన్న ఎన్నో సమస్యలను ప్రధాని మోడీ పరిష్కరించి రాజ్యాంగ వ్యవస్థను అనుసరించి దేశ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అలాగే కాకినాడ నగరంకు సంబంధించి పేరుకుపోయిన సమస్యలను తెలియజేసి, పరిస్కరించి నగరాన్ని అభివృద్ధిలో నిలిపేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు అనపర్తి వెంకటేష్, కొక్కిలిగడ్డ గంగాధర్, పైడా వెంకట నారాయణ, చక్కా రమేష్, గాలిదేవర శేఖర్, షేక్ వల్లీ పాల్గొన్నారు.

## గుండెపోటుతో జర్నలిస్ట్ తాళ్ల శ్రీనివాసరావు మృతి..



**నందిగామ,జూన్ 28 (వార్తాప్రభ) :** "వార్తాప్రభ" లో వీరులపాడు జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్న తాళ్ల శ్రీనివాసరావు గుండెపోటుతో గురువారం మృతి చెందారు. శ్రీనివాసరావుకు మూడు సంవత్సరాల కుమార్తె,భార్య ఉన్నారు. శ్రీనివాసరావు జర్నలిస్టుగా ఈ ప్రాంతంలో మంచి పేరు తెచ్చుకున్నారు. జుజ్జూరు గ్రామంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తక్కువ ఫీజు తో విద్యాబోధన చేసి విద్యార్థులను ఆదుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాసరావు మృతి చెందారని విషయం తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి జర్నలిస్టు బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు స్పందిస్తూ, పరిష్కార మార్గాన్ని అధికారులకు తెలియజేస్తూ ఉండేవారు. తోటి జర్నలిస్టు మృతి చెందారని తెలవగానే జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఆలూరు గ్రామం చేరుకొని శ్రీనివాసరావుకు ఘనంగా నివాళులర్పించారు. జర్నలిస్టులో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వైఎస్ఆర్సిపి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున శ్రీనివాస్ రావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. శ్రీనివాసరావు మృతి చెందాడని విషయం తెలుసుకొని నందిగామ శాసనసభ్యులు తంగిరాముల సౌమ్య వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసి సంతాపం తెలియచేశారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు జర్నలిస్ట్ శ్రీనివాసరావు మృతి చెందారని తెలుసుకొని సంతాపం, సానుభూతి తెలియజేశారు. జర్నలిస్టు నాయకులు మాతంగి పుల్లారావు, లాల్ అహ్మద్ గౌస్, విలేఖరి గురజాల శ్రీనివాసరావు, విలేఖరి వాసు, విలేఖరి రవికుమార్ లు, అల్లూరి తెలుగుదేశం నాయకులు తిరుమల చిట్టి శివ, గ్రామ సర్పంచి సూర్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం రైతు నాయకులు భారత రెడ్డి, గురజాల అజయ్ కుమార్, దగ్గులు చిన్ని మరియు జర్నలిస్టులు ప్రజా ప్రతినిధులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. జర్నలిస్టుగా నిబద్ధతగా ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా నిర్వహించిన మిత్రుడు తాళ్ల శ్రీనివాసరావు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు తమ సంతాపాన్ని తెలిపారు.

## ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు వినతి పత్రం



**గిద్దలూరు,జూన్ 28 (వార్తాప్రభ) :** గిద్దలూరు అసెంబ్లీ, గిద్దలూరు పట్టణము లో ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ లేక ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియచడానికి సరి అయిన ప్లాట్ ఫారం అయిన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించి ప్రెస్ క్లబ్ బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పి శెట్టి ఉదయ శంకర్ ప్రకాశం జిల్లా కలెక్టర్ ని ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ లో కలిసి వారికి వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కలెక్టర్ సుముఖంగా ఉన్నారని సుముఖం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ కార్య దర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

## పెద్దలు పనికి, పిల్లలు బడికి

● మండల విద్యాధికారి రామాంజనేయులు.



**నందవరం,జూన్ 28 (వార్తాప్రభ) :** బడి బయట పిల్లలు బడిలోనే ఉండాలని, పెద్దలు పనికి పిల్లలు బడికి వెళ్లాలని, ఆడపిల్లల చదువు అవనికి వెలుగు అని మండల విద్యాధికారులు రామాంజనేయులు, రఘునాథ్ లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన నందవరం స్పెషల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో "నేను బడికి పోతా" కార్యక్రమంలో భాగంగా నందవరం గ్రామ ప్రధాన పురవీధుల గుండా పాఠశాల నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహరమును కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు విజ్ఞానాన్ని, తెలివితేటలను, సమాజంలో మనిషి మంచిగా జీవించే విధానాన్ని నేర్పుతోందన్నారు.గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు రామాంజనేయులు, రఘునాథ్ స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుబ్బన్న ఉపాధ్యాయులు విజయశాంతి లక్ష్మీదేవి, గౌతమి ప్రియదర్శిని, విద్యాశాఖ సిబ్బంది సిఆర్పిలు ఉరుకుందు , మహేశ్వరి , ఐఆర్టీలు వెంకటసుబ్బయ్య, ప్రశాంత్, శైలజ, షాషు భాష, తదితరులు పాల్గొన్నారు.

## మయూరి శ్యామ్ దాతృత్వంతో గురుకులంలో సామూహిక జన్మదిన వేడుక



**గూడూరు, జూన్ 28 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు రోటేరియన్ పి హెచ్ ఫ్ డాక్టర్ శ్యామసుందరరావు అలియాస్‌లి మయూరి శ్యామ్ యాదవ్ దాతృతమ్ తో ఏ.పి.టి.డబ్ల్యూ.ఆర్. మినీ గురుకులం నందు ప్రతీ నెలా క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదినాలను 9 మంది విద్యార్థినుల చేత భారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నేను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మ ఆశీస్సులు, నా తల్లదండ్రులు కీర్తిశేషులు వనమ్మ, కృష్ణయ్య దీవెనలు తో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కల్యాణ మండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రియత మరియు ఉపాద్యాయునులు పాల్గొన్నారు.

## తాను ప్రోత్సహించిన వ్యక్తి కి జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం రావటం పట్ల హర్షం వ్యక్తం చేసిన బి.సి.నేత"భేరి

● తన విద్యా సేవా కార్యక్రమాల్లో అద్భుత విజయం

● ఇది కదా విజయం అంటే ● ఇదే కదా ఆత్మ సంతృప్తి అంటే



**హైదరాబాద్, జూన్ 28 (వార్తాప్రభ) :** బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తాను అన్ని విధాలుగా ప్రోత్సహించిన పెద్ది రాజుల చంద్రయ్య కుమారుడు పెద్ద రాజుల మధు అనే విద్యావంతుడు నేడు గురుకుల జూనియర్ లెక్చరర్ గా సెలెక్ట్ అయ్యారనీ సంతోషం వ్యక్తం చేశారు. అందుకు ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ పెద్ద రాజుల మధుకు అభినందనలు తెలియజేశారు. అతిగా సినిమా పరిశ్రమ మీద ఆసక్తి పెంచుకున్న మధుకి అన్ని విధాలుగా ప్రేరణ కలిగించి, అన్ని అర్హతలు ఉన్నాయని అతనిని ఉద్యోగానికి ప్రేరేపించి నా సహాయ సహకారాలు అందించినట్లు భేరి పేర్కొన్నారు. మధు నా మాటకు కట్టుబడి, కష్టపడి ఇష్టపడి చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించుకున్నాడన్నారు . ఇప్పుడు మధు ఒక వ్యక్తి కాదు ఒక కుటుంబం, ఒక సమాజం, పిల్లల భవిష్యత్తు తలరాత దిద్దే గురువు అన్నారు. ప్రతి యేటా మా అమ్మ నాన్నల పేరిట భేరి వెంకటమ్మ- భేరి వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న విద్యా సేవా కార్యక్రమాల్లో ఇలాంటి ఫలితాలు వస్తే, అంతకన్నా ఆనందము ఎం ఉంటుందన్నారు. మధు ప్రభుత్వ ఉద్యోగ సాధించటం పట్ల తనకు ప్రోత్సాహం గానే కాక,చాలా గర్వంగా ఉందనన్నారు. తాను ఎరువేసిన చెట్టు ఇతరులకి ఫలాలు అందిస్తే అంతకన్నా సంతోషం ఇంకేం ఉంటుంది అని అన్నారు. ఇలాంటి ఫలితాలే నాకు సంతృప్తినివ్వడమే కాకుండా ఇంకా చాలా మందికి సాయం చేయడానికి స్ఫూర్తినిస్తాయి అని అన్నారు. అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదంటారనీ, నేను చదువుకోలేదు కాదు నాకు చదువుకునే అవకాశం రాలేదన్నారు. నా చిన్ననాడే నేను అన్నీ కోల్పోయాననీ, చదువు విలువ నాకు బాగా తెలుసు కాబట్టి, చదువుకునే విద్యార్థులకు నాకు దేవుడిచ్చినంతగా నా శక్తి సామర్థ్యాల మేరకు సాయం చేస్తూనే నా కడవరకు అని ఉంటా అన్నారు. ఈ సందర్భంగా పెద్దరాజుల మధు మాట్లాడుతూ పెద్దాయన భేరి రాంచందర్ గారు నాకు మాట చెప్పారు. మనిషి మంచి విలువలతో బతకాలి అన్నారు. సమాజానికి ఉపయోగపడాలన్నారు. తల్లిదండ్రులను మరవరాదనీ, విస్మరించరాదని అన్నారు. సినిమా పిచ్చి ఉన్న నాకు అన్ని అర్హతలు ఉన్నా పిల్లల తలరాత మార్చి దేశ భవిష్యత్తును దిద్దాల్సిన నువ్వు ఇలా ఉండడం కరెక్ట్ కాదని నాలో ప్రేరణ కలిగించి, నన్ను ఈ దిశగా అడుగులు వేయించిన ఆ మహా మనిషికి ఆజన్మాంతం కృతజ్ఞుడనై ఉంటానని అన్నాడు. నా చివరి శ్వాస వరకు ఆయన అడుగుజాడల్లోనే ఆయన మార్గంలోని పయనిస్తానని మధు పేర్కొన్నారు.

## రిజర్వేషన్ సమస్య పరిష్కరించాలి

■ తెలంగాణ మెపా రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న ముదిరాజ్




**అడ్డగూడూర్: జూన్ 28 ( వార్త ప్రభ)** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మేనిఫెస్టో లో పేర్కొన్న ముదిరాజ్ ల రిజర్వేషన్ సమస్య ను పరిష్కరించాలని. ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దాసరి వీరన్న మాట్లాడుతూ ముదిరాజ్ ల చిరకాల వాంచ అయిన బిసి-డి నుండి బీసీ - ఏ లోకి మారుస్తామని పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో ప్రస్థావించారు గుర్తు చేశారు. సిఎం గా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు. లేని యెడల త్వరలోనే పోరాటానికి భవిష్యత్తు కార్యాచరణ తీసుకుంటామన్నారు. అదే విదంగా మంత్రి వర్గ విస్తరణ లో రాష్టంలో అధిక జనాభా ఉన్న ముదిరాజ్ లకు సముచిత స్థానం కల్పించాలి వారు కోరారు. ఈ సమావేశంలో మెపా జిల్లా నాయకులు మాదాసు నర్సింహా , మాదాసు రాములు , దొంతరబోయిన వెంకన్న , దాసరి అర్వపల్లి, సాయిని మనోహర్ , దాసరి ఈశ్వర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## వాహన తనిఖీల్లో ద్విచక్ర వాహనాల దొంగను పట్టుకున్న కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాహనాల దొంగను పట్టుకున్న పోలీసులుకొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఎస్సై విజయ తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా పోలీసులను చూసి ద్విచక్ర వాహనంతో అటుగా వస్తున్న ఒక వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతనిని పట్టుకున్నారు.అనంతరం విచారించగా అతని పేరు సల్లా చంద్రశేఖర్,S/o.ముసలయ్య,38 yrs,R/o.హౌసింగ్ బోర్డు కాలనీ, చుంచుపల్లి, N/o.రత్నాల చెరువు,మంగళగిరి,గుంటూరు జిల్లా అని తెలిపాడు.కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో మూడు బైకులను దొంగతనం చేసినట్లుగా అతను అంగీకరించడం జరిగిందని వన్టౌన్ సిఐ కరుణాకర్ వివరాలను వెల్లడించారు.నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని తెలిపారు. ప్రతిభగానపరిచిన హెడ్ కానిస్టేబుల్ ఫుని,కానిస్టేబుళ్ళు సురేష్,వీరన్న,నరేష్ ప్రసాద్ లను సిఐ అభినందించారు.

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కల్పించిన సెక్రటరీ జ్యోతి



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఐఏఎస్ ఆదేశానుసారం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీ ఓ సత్యనారాయణ సూచనలతో గౌతమ్ పూర్ పంచాయతీ సెక్రటరీ జ్యోతి ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై గ్రామ సభ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి మన శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా,వ్యాధి నిరోధకత లేకుండా ,అనేక జబ్బుల బారిన పడతాడని అనగా గుండె నొప్పి, పక్షవాతం, పుపూస రక్త పోటు, అందత్వం, పిత్తాశయ రాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. అందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని గ్రామ ప్రజలందరికీ తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రామ సమాఖ్య వివో ఏ పద్మ డ్వాక్రా మహిళలు ఏఎన్ఎం విజయ కుమారి కౌసల్య కాంతామని ఆశాలు నిర్మల సరోజ సరిత వెంకటలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ కేస్లీ పంచాయతీ గుమస్తా శివ గ్రామ పెద్దలు రవీందర్ వివో ఏ జాల విజయ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుటుంబ సభ్యులను కలిసిన ఎంపీటీసీ ముడిమడుగుల మహేందర్..

**బెల్లంపల్లి జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుటుంబ సభ్యులను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ ముడిమడుగుల మహే ందర్..బెల్లంపల్లి నియో జకవర్గంలో యువతను ప్రోత్సహించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సమయంలో కష్టపడ్డ యువ నాయకులకు అండగా ఉంటానని, బెల్లంపల్లి నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపిటిసి మహేందర్ తెలిపారు...



## నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులే - ట్రాఫిక్ ఎస్సై నరేష్






**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, వాహనాలకు నంబరు ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్స్ వంచినా, అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కె నరేష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, డిఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఎస్సై నరేష్ తమ సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టి నంబరు ప్లేట్లు లేని పలు వాహనాలను సీజ్ చేసి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేసి, పోలీస్ స్టేషన్ కి తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతినిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్, డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ తనిఖీలలో ఎస్సై నరేష్ తో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయత నేత సందెనవేణి మహేంద్ర నాథ్ 55వ జన్మదిన వేడుకలు

❒ మహేంద్ర నాథ్ జన్మదిన వేడుకలు సందర్భం గా అనాధ మానసిక దివ్యాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమలు ఘనంగా జరుపుకుంటున్న రాష్ట్ర, జిల్లాల మండల నాయకులు

**హైదరాబాద్, జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జన హృదయ ఆత్మీయ నేత, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సందెనవేణి మహేందర్ నాథ్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మరియు రాష్ట్ర సలహాదారు భేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 55వ పుట్టినరోజు సందర్భంగా అడ్వాన్స్ గురువారమే మహేంద్ర నాథ్ యాదవ్ హైదరాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లి లోని ఆయన నివాసంలో సంఘ నాయకులు శాలువాల తో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, మన యాదవ కుటుంబంలో మహేందర్ నాథ్ యాదవ్ అన్న జన్మించడం యాదవులకు ఒక వరం అన్నారు. మహేందర్ అన్నా ఎవ్వరూ ఆపద లో ఉన్న అంటే క్షణం ఆలస్యం చేయకుండా నేనున్నా... అని ధైర్యం చెప్పి సహాయం చేసే గొప్ప మహనీయుడన్నారు. దాదాపు లక్షలమందికి పైగా సహాయ సహకారాలు అందించిన మంచి మనసున్న మనిషి, మానవతకు మారుపేరన్నారు. ఈ సందర్భంగా యాదవ జాతిలో పుట్టడం తన అదృష్టం అని మహేంద్ర నాథ్ అన్నారు. ఈరోజు కార్యక్రమాలు మహేంద్ర నాథ్ యాదవ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆలయాల్లో పూజలు చేసి అనాధ ఆశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు పండ్ల పంపిణీలు చేసిన అనంతరం మంచిర్యాల జిల్లా భీమారం చెన్నూర్ మండలం సుద్దాల లో భూపాల్ పల్లి జిల్లా ల్లో కరీంనగర్



జిల్లాలో హైదరాబాదు శేర్లింగంపల్లి లో కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం నాయకులు రాష్ట్రఉపాధ్యక్షుడు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కడారి ఐలన్న, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్, కొమ్ము జయరాజు యాదవ్, సులోచన కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షులు సంజన వేణి ప్రసాద్ యాదవ్, కాల్వ శ్రీనివాసు యాదవ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెగొండ రాజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి అల్లంల సదానందం యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు గజ్జి రమేష్ యాదవ్ జిల్లా సోషల్ మీడియా కాటవీని మహేష్ యాదవ్, చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షులు మండే మల్లేష్ యాదవ్, మంచిర్యాల్ నియోజకవర్గం అధ్యక్షులు మారం రఘు యాదవ్, కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సందనవేణి మల్లేష్ యాదవ్, దార వేణి తిరుపతి యాదవ్, బోయిని మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, చవ్వ శివా యాదవ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని పీవీ

❒ ఘన నివాళులు అర్పించిన శాసనసభ్యులు అరికపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,జూన్ 28 (వార్తాప్రభ):**భారతదేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు, ప్రధాని పదవి చేపట్టిన తొలి దక్షిణాత్యుడు,తెలంగాణ ముద్దు బిడ్డ,గొప్ప రాజనీతిజ్ఞుడు,బహుభాషా కొవిందుడు, రచయిత,భారత రత్న,భారతదేశ మాజీ ప్రధానమంత్రి,స్వర్గీయ పాములపర్తి వేంకట నరసింహారావు జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలకు ఊతం ఇచ్చి, భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన తెలంగాణ ముద్దుబిడ్డ,మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.గొప్ప దార్శనికుడు అని ఆయన జీవితం భావితరాలకు ఆదర్శం అని,ప్రధాని పదవి చేపట్టిన ఒకే ఒక్క తెలుగువాడు.భారత ఆర్థిక వ్యవస్థలోహొవిప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి పివి నర్సింహారావు అని. శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా,ముఖ్యమంత్రిహొగానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు.తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం అని,గొప్ప పరిపాలన దక్షుడు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. ఆయన జీవితం ఎంతోమందికి ఆదర్శం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శర్మ, కాశినాథ్ యాదవ్,పోతుల రాజేందర్, చంద్రమోహన్ సాగర్,రాము, మల్లయ్య,రజినీకాంత్,శివ సాగర్,రవి,జగన్,అంజలి మరియు తదితరులు పాల్గొన్నారు.



## అధికారులపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య..

❒ జగిత్యాల జిల్లా రవణాశాఖాధికారి వంశీధర్

**జగిత్యాల, జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**::హైదరాబాద్ లోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యాలయంలో జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ కుమార్ పై ఆటో యూనియన్ నాయకుడు అమానుల్లా ఖాన్ చేసిన దాడికి నిరసనగా జగిత్యాల జిల్లా అధికారులు శుక్రవారం పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో డిటిఓ జీ.వంశీధర్ ఆధ్వర్యంలో అధికారులు పెన్ డౌన్ చేపట్టారు. అనంతరం వంశీధర్ మాట్లాడుతూ విధుల్లో ఉన్న కమిషనర్ పై కొందరు దాడి చేయటం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా దాడులకు పాల్పడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇటువంటి దాడులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర యూనియన్ సంఘాల ఆదేశాల మేరకు దాడికి నిరసనగా జగిత్యాల జిల్లా లో పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకటించండి..!!

❒ జాబ్ మేళాలు ఎవర్నీ మోసం చేయడానికి..??

❒ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి జాబ్ మేళాలు అంటూ నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన బీఎస్పీ యువజన విభాగం కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన యూత్ డిక్లరేషన్ సభలో నాటి పీసీసీ అధ్యక్షుడు,నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతీ సంవత్సరం జూన్ 2 తేది కల్లా ఖాళీ ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి సెప్టెంబర్ 17 లోపు నియామకాలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 2లక్షల ఉద్యోగాలతో పాటు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా,ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.నిరుద్యోగ భృతి ఎప్పటి నుండి ఇస్తారని ప్రశ్నించారు.ప్రభుత్వం జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.ఈకార్యక్రమంలో సాయి,గుడివాడ రాజేందర్,వంగా రవిశంకర్,సందేలా సందీప్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధురాలిని కాపాడిన బ్లుకోల్ట్ పోలీసులు

❒ అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భద్రాచలంలోని గోదావరి నది స్నానగట్టాల వద్ద గోదావరి నదిలో దిగి ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధురాలిని భద్రాచలం బ్లూ కోల్ట్స్ సిబ్బంది కాపాడారు.కొత్తగూడెంలోని రామవరం కాలనీకి చెందిన భారతి అనే వృద్ధురాలు కడుపునొప్పితో బాధపడుతూ తన పిల్లలను ఇబ్బంది పెట్టలేక ఆత్మహత్యకు పాల్పడటానికి ప్రయత్నించింది.ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధురాలిని కాపాడి చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన బ్లూ కోల్ట్స్ పోలీసు కానిస్టేబుల్ అధికారులు సురేంద్ర, జంపయ్యలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రైవేట్ స్కూల్స్ కన్నా దీటుగా ప్రభుత్వ స్కూల్స్ ఉత్తమ ఫలితాలు సాధించాలి

-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ దిశ నిర్దేశం



**శేరిలింగంపల్లి,జూన్ 28 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, స్కూల్ హెచ్.ఎం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,రవి యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్,జన చైతన్య అధ్యక్షులు నర్సింహా,పాండు, పాఠశాల ఉపాధ్యాయులు పాండురంగ రెడ్డి,శోభారాణి, స్పందన,హేమబిందు,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్,కండక్టర్ సన్మానం.




**అదిలాబాద్ జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ లకు ఆ శాఖ అధికారులు సన్మానించి అభినందించారు. అదిలాబాద్ డిపో లో లక్ష లక్ష్యం చాలెంజ్ లో భాగంగా ఏప్రిల్,మే నెలలో మంచి ఆదాయం తీసుకో వచ్చిన ముగ్గురు కండక్టర్లు, ముగ్గురు డ్రైవరు కు శుక్రవారం క్యాంపస్ అవార్డ్ అందించి. సన్మానించారు. అలాగే ఫోన్ మాట్లాడుతూ బస్సు ఎక్కవోద్దు అని పోస్టర్ ను ఆర్టిఏ ఎంవిఐ హరిందర్ కుమార్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సాల్మన్,డిప్యూటీ ఆర్ఎంఓఎస్ ప్రణీత్,డిఎం కల్పన పలువురు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## రెడ్లు తెగబడి ఓడించారా వైసీపీని ?

రెడ్లు అంటే రాజకీయంగా ఎంతో ప్రభావవంతమైన వర్గాలు. వారు ఆధునిక ప్రజాస్వామిక యుగంలో కాకుండా అంతకు ముందు నుంచి కూడా ఆధిపత్య శక్తులుగా ఉన్నారు. రాజ్యాలు ఏలారు. వారు తలచుకుంటే ఎవరిని అయినా అందలం ఎక్కించగలరు, అలాగే దించగలరు. అలాంటి రెడ్లు ఉమ్మడి ఏపీలో కానీ విభజన ఏపీలో కానీ తమ రాజకీయ పలుకుబడిని ఎక్కడా కోల్పోలేదు అన్నది వాస్తవంఇక ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ తోనే అల్లుకుని పవర్ ఫుల్ పాలిటిక్స్ చేసిన రెడ్లు, విభజన ఏపీలో వైసీపీని అనుసరించారు. ఆ పార్టీ ద్వారా తమ రాజకీయ ఆకాంక్షలను నెరవేర్చుకోవాలని భావించారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక వారి కోరికలు ఏవీ తీరకపోతే తీరని ఆశాభంగం ఎదురైంది అని అంటున్నారు. వైసీపీకి బ్యాక్ బోన్ గా ఉండే రెడ్లు తాజా ఎన్నికల్లో ఫస్ట్ టైం వైసీపీ మీద రెడ్ సిగ్నల్ చూపించారు అని అంటున్నారు.తమ బలంతో తన స్వేదంతో అధికారంలోకి వచ్చిన జగన్ తమను లైట్ తీసుకోవడం సహించలేకపోయిన రెడ్లు భారీగానే వైసీపీకి దెబ్బ కొట్టారు. ఆ ఫలితమే 11 సీట్లకు వైసీపీని పడదోసి పాతాళం అంచులను చూపించింది అని అంటున్నారు. రాయలసీమలోన్ నాలుగు జిల్లాలలో రెడ్ల ప్రాబల్యం గణనీయంగా ఉంటుంది. 2011లో వైసీపీ ఏర్పాటు చేసిన నాటి నుంచి కొమ్ము కాస్తూ అనేక ఎన్నికల్లో ఆ పార్టీ వెంట నిలిచిన రెడ్లు 2024లో మాత్రం కాడె వదిలేశారు.దాంతో మొత్తం నాలుగు జిల్లాల్లో 52 అసెంబ్లీ నియోజకవర్గాలలో వైసీపీకి దక్కినవి సోది లోకి కూడా కాకుండా పోయాయి. అదే విధంగా నెల్లూరు అంటే పెద్దా రెడ్లకు కేరాఫ్ అని చెబుతారు. అలాంటి చోట వైసీపీ 2014లో మెజారిటీ సీట్లు సాధించింది. 2019లో ఏకంగా క్లీన్ స్వీప్ చేసింది. 2024లో చూస్తే మొత్తానికి మొత్తం సీట్లను టీడీపీ గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసి పారేసింది. ఇక్కడ పదికి పది సీట్లలో రెడ్ల ప్రాబల్యం గణనీయంగా ఉందన్న సంగతి మరవరాదు అంటున్నారు.ఇక ప్రకాశం జిల్లాలో చూసుకుంటే మొత్తం 12 అసెంబ్లీ సీట్లలో ఎనిమిది నియోజకవర్గాలలో రెడ్ల ప్రాబల్యం ఉంది అని అంటున్నారు. ఇక పల్నాడులో రెడ్ల ప్రాబల్యం నాలుగు జిల్లాలలో గణనీయంగా ఉంది. అదే విధంగా చూస్తే ఈస్ట్ గోదావరి జిల్లాలో రెండు నియోజకవర్గాలలో రెడ్లు శాసిస్తూ ఉంటారు. అలాగే విశాఖలో చూస్తే గాజువాక సీటులో రెడ్ల ప్రాబల్యం ఉంది.మొత్తంగా చూసుకుంటే రాయలసీమ 52 ప్లస్ నెల్లూరు 10 ప్లస్ ప్రకాశం 8 ప్లస్, పల్నాడులో 4 ప్లస్ ఈస్ట్ గోదావరి 2 ప్లస్ విశాఖ 1 కలులుకుంటే మొత్తం 77 అసెంబ్లీ నియోజకవర్గాలలో రెడ్లు రాజకీయాలను శాసించే స్థాయిలో ఉన్నారు.రాయలసీమలో చూసుకుంటే ఎస్సీ రిజర్వుడు సీట్లలో సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మునిసిపల్ చైర్మన్లు ఇలా లోకల్ బాడీస్ లో రెడ్లే అధిక శాతం పదవులలో ఉంటారు. ఇంతలా గ్రౌండ్ లెవెల్ వరకూ అధికారాన్ని పంచుకుని సామాజిక వర్గాల పరంగా ప్రభావం చూపిస్తూ అన్నింటా తామే అయిన రెడ్లు ఎందుకు వైసీపీకి ఓటేయించి గెలిపించలేకపోయారు అన్న చర్చ సాగుతోంది.అయితే గత అయిదేళ్లలో వైసీపీ పాలనలో వారు పూర్తిగా అసంతృప్తికి లోను అయ్యారని అంటున్నారు. అది దావానలంగా మారి పెరిగి ఎన్నికల వేళకు చిచ్చు పెట్టింది అని అంటున్నారు. లోకల్ బాడీస్ లో రెడ్లు గెలిచి రాజకీయ అధికారం సంపాదించినా ఖర్చు పెట్టేందుకు పైసా కూడా నిధులు లేవని అంటున్నారు.వైసీపీ ఏలుబడిలో సర్పంచుల పరిస్థితి ఎంతలా దిగజారింది అంటే వారికి చెక్ పవర్ కూడా ఇవ్వలేదు. వారు బిల్స్ అడుగుతారేమో అని ఇలా చేశారు అంటున్నారు. దీంతోనే వారికి మండిందని అంటున్నారు. ఇక చూస్తే గతసారి వైసీపీ గెలిచిన 151 ఎమ్మెల్యేలలో రెడ్లు 50కి పైగా ఎమ్మెల్యే సీట్లు గెలిచి ఉన్నారు. ఈ నిష్పత్తిలో వారికి కేబినెట్ కూర్పులో కచ్చితంగా ఎనిమిది నుంచి పది పోస్టులు దాకా రావాలి.కానీ సామాజిక న్యాయం అని చెప్పి వారిని పక్కన పెట్టేశారు. జస్ట్ మూడు నాలుగు పోస్టులకే పరిమితం చేశారు. దీనితో వారికి కాలిపోయింది అని అంటున్నారు. అలాగే వారికి నామినేటెడ్ పదవుల విషయంలోనూ అన్యాయం చేశారు అని అంటున్నారు. ఇక కాంట్రాక్టులు ఏమైనా చేసుకోవాలనుకున్నా సర్కార్ నుంచి డబ్బులు విదిలించే పరిస్థితి లేదు. ఇలా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా దెబ్బ తిన్న రెడ్లు తెగబడి మరీ వైసీపీని కసిగా ఓడించారు అని అంటున్నారు.

## జగన్ కి భారీ షాక్ ఇచ్చిన అలీ

**అమరావతి జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**టాలీవుడ్ కమెడియన్ అలీ జగన్ కి బిగ్ షాక్ ఇచ్చారు. రిజల్ట్స్ వచ్చి అతి పెద్ద డిజాస్టర్ లాంటి ఫలితాన్ని అందుకున్న వైసీపీకి జూన్ నెల ముగియకుండానే అలీ రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీ నుంచి తప్పుకుంటున్నట్లుగా అలీ ప్రకటించేశారు. దాంతో ఆయన ఫ్యాన్ పార్టీకి ఇక మీదట ఫ్యాన్ కానట్లే అని అంటున్నారు.ఆయన 2019 ఎన్నికల నుందు వైసీపీలో చేరారు. అప్పటికే అభ్యర్థులను ప్రకటించడం వల్ల అలీకి జగన్ సీటు ఇవ్వలేకపోయారు. ప్రభుత్వం వస్తే మంచి గౌరవం ఉంటుందని అలీకి హామీ ఇచ్చారు. ఆ లెక్కన ఎమెల్సీ కానీ రాజ్యసభ కానీ అలీకి దక్కుతుందని భావించారు.కానీ ప్రతీ సారీ ఊరించిన ఆ పదవులు అలీకి చేరలేదు. అయితే అలీకి ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు పదవిని మాత్రం ఇచ్చారు. అయితే అలీ జగన్ ని పొగుడుతూ వచ్చారు. గతసారి బాగా ప్రచారం చేశారు. ఈసారి ఎన్నికల్లో టికెట్ వస్తుందని ఆశించారు. రాజమండ్రి అర్బన్ కానీ లేదా గుంటూర్లో అసెంబ్లీ సీటు కానీ గుంటూరు లేదా కర్నూల్ లలో ఎంపీ సీటు కానీ ఆయన ఆశించారు అని అంటారు.కానీ మొత్తం జాబితాలు రిలీజ్ అయినా ఎక్కడా అలీ పేరు మాత్రం లేదు. దాంతో అలీ ఎన్నికలకు ముందే ఫుల్ సైలెంట్ అయిపోయారు. ఆయన ప్రచారంలో పాల్గొన లేదు. వైసీపీ స్టార్ కాంపెయినియర్లలో ఆయన పేరు కూడా ఎక్కడా లేదు. దాంతో ఆనాడే అలీ దూరం అవుతారని అనుకున్నారు.అయితే రిజల్ట్స్ వచ్చి దాదాపు నెలకు దగ్గర పడుతున్న వేళ అలీ తన డెసిషన్ ప్రకటించారు. ఆయన వల్ల పార్టీకి ఏమి దక్కింది అన్నది ఒక చర్చ అయితే ఆయనకు పార్టీ ద్వారా ఏమి దక్కింది అన్నది మరో చర్చ. అయితే ఆయన ప్రచారానికి వైసీపీకి ఇచ్చిన ఎలక్ట్రానిక్ మీడియా అడ్వైజర్ పదవికీ సరిపోయింది అని అంటున్న వారూ ఉన్నారుటాలీవుడ్ మొత్తం వైసీపీని వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ప్రముఖ కమెడియన్ గా ఉన్న అలీ వచ్చి చేరడం ఒక విధంగా బూస్టప్ గానే ఉంది. కానీ సినీ రంగంలో వైసీపీకి మద్దతుని ఆయన కూడగట్ట లేకపోయారు అన్న చర్చ కూడా ఉంది. ఆయన మీడియా ముందు వచ్చి స్ట్రాంగ్ గా వైసీపీని సమర్ధించిన సందర్భాలు కూడా తక్కువ అన్న వారూ ఉన్నారు. అలీకి చట్ట సభలలో ప్రవేశించాలని కోరిక.దాని కోసం పాతికేళ్ళ క్రితమే ఆయన టీడీపీలో చేరారు. కానీ ఆయన ఆశలు అక్కడ తీరలేదు. వైసీపీలో 2019లో వచ్చారు. అక్కడా తీరలేదు. మరి అలీ తిరిగి టీడీపీలో చేరుతారా తన సినీ స్నేహితుడు పవన్ కళ్యాణ్ జనసేనలో చేరుతారా అనేది చూడాలి. మొత్తానికి అలీ ఆశలు 2029 ఎన్నికల్లో అయినా తీరుతాయా అన్నది కూడా చూడాలి.అలీ సంగతి అలా ఉంటే వైసీపీకి సినీ మద్దతు అన్నది పూర్తిగా కరవు అని అలీ రాజీనామా రుజువు చేసింది. ఇక మిగిలింది పోసాని క్రిష్ణ మురళి. ఎన్నికల ఫలితాల తరువాత ఆయన కూడా సైలెంట్ అయిపోయారు. సినీ రంగం ప్రజలను ప్రభావితం చేసే పవర్ ఫుల్ ఫీల్డ్. అక్కడ నుంచి వైసీపీకి మద్దతు తక్కువగానే మొదటి నుంచి ఉంది. అయితే అలా వచ్చిన వారిని సైతం వైసీపీ ఉంచుకోలేకపోయిందా లేక వారు ఇమడలేకపోయారా అన్నది కూడా చర్చగానే ఉందిసూపర్ స్టార్ క్రిష్ణ సోదరుడు ప్రముఖ నిర్మాత ఆదిశేషగిరిరావుతో మొదలెడితే జీవితా రాజశేఖర్, జయసుధ, మంచు మోహన్ బాబు, భానుచందర్, ఎస్వీ క్రిష్ణారెడ్డి అచ్చిరెడ్డి, హీరో రాజా ఇలా చాలా మంది వైసీపీలోకి వచ్చారు. వెళ్లారు. అదే టీడీపీకి అయితే మొదటి నుంచి అభిమానులుగా ఉన్న వారు అలాగే కంటిన్యూ అవుతున్నారు.

## దుర్గమ్మను కొలిస్తే జయాలే కానీ భయాలుండవు

■ ఖడ్గమాలార్చనలో పాల్గొన్న శ్రీమతి వాణీమోహన్, కిమ్స్ కృష్ణయ్య



**విజయవాడ పశ్చిమ జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మనస్సును దుర్గమ్మ వైపు స్థిరంగా నిలిపే శక్తి లేకపోతే ఎన్ని యజ్ఞ యాగాలు, జపతాపాలు చేసినా నిష్ప్రయోజనాలైపోతాయని కిమ్స్ హాస్పిటల్స్ చైర్మన్, మాజీ మంత్రి బొల్లినేని కృష్ణయ్య అన్నారు. ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం ప్రత్యేకంగా ఏర్పాటైన శ్రీదేవీ ఖడ్గమాలా నామార్చన పూజలో ఆయన కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత , శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ అత్యద్భుతంగా రచించి సంకలనం చేసిన ' శ్రీమాలిక ' ఇరవై ఐదవ ప్రచురణను సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ శ్రీమతి డాక్టర్ జి . వాణీ మోహన్ ఆవిష్కరించగా , మంగళగిరి నృసింహ భగవానుని ప్రత్యేక గ్రంధం ' నారసింహా ... ఉగ్రసింహా ' తృతీయ ప్రచురణను బొల్లినేని కృష్ణయ్య ఆవిష్కరించారు.శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. ఎస్. రామారావు మాట్లాడుతూ అనన్య భక్తితో దుర్గమ్మను కొలిస్తే జీవితంలో జయాలే కానీ భయాలుండవని పేర్కొంటూ దేవస్థానానికి పరమాద్భుతమైన ' సౌభాగ్య ' లక్ష గ్రంధాలను భక్తుల సౌకర్యార్థం బహూకరించిన బొల్లినేని కృష్ణయ్యకు , పరమ శోభాయమానంగా రూపొందించిన ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ మర్యాదలమధ్య వేదపండితులచే ఆశీర్వచనం, దుర్గమ్మ చిత్రపటాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ కమీషనర్ శ్రీమతి వాణీమోహన్, మాజీ మంత్రి బొల్లినేని కృష్ణయ్యలకు ఇ.ఓ రామారావు అందజేశారు.

## బలివాడ రామారావు పట్నాయక్ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**విజయవాడ పశ్చిమ జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బలివాడ రామారావు జ్ఞాపకార్ధంశ్రీ పుచ్చపల్లి లీల ఎలిమెంటరీ స్కూల్లో అనేక సేవా కార్యక్రమాలు భాగంగా శుక్రవారం విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలివాడ శివకుమార్ పట్నాయక ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్స్ బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు నాగోతి రామారావు చేతుల మీదుగా పంపిణీ చేయగా ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బలివాడ రామారావు పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారి కుమారుడు శివకుమార్ పట్నాయక్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు చాలా గొప్పవని వారు ఎప్పటినుండో సర్వీస్ కార్యక్రమాలు చేస్తూ తండ్రి పేరు స్థిరస్థాయిగా నిల్చుకునే విధంగా చూసుకుంటే మంచి వ్యక్తిని శివకుమార్ పట్నాయక్ ని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ భావన పల్లవి మాట్లాడుతూ ఈరోజు పట్నాయక్ నాన్న పేరు మీద శివకుమార్ పట్నాయక్ పుస్తకాలు ఇవ్వడం చాలా ఆనందదాయకమని విద్యార్థులకు స్కూలు ఓపెన్ అయ్యే సమయానికి ఇలా నోట్ బుక్స్ ఇవ్వడం మూలంగా పిల్లలకి ఎంతో సాయం అందిస్తారని తెలియజేశారు .వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం కోటేశ్వరరావు, బంగారు రాజు, డి శ్రీనివాసరావు అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి!!!



### నివాళులర్పించిన ప్రముఖులు!!!

**మచిలీపట్నం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శుక్రవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించిన నాయకులు మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ పీవీ నరసింహారావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి. స్థితప్రజ్ఞుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, భారతరత్న అవార్డు గ్రహీత అయిన స్వర్గీయ మాజీ మన ఎక్తైక తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జీవిత ఆశయాన్ని, స్ఫూర్తిని నేటి రాజకీయ నాయకులు, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, తెలుగుదేశం , జనసేన, బిజెపి నాయకులు, వివిధ సంఘాల నాయకులు అన్నారు.స్వర్గీయ మన మాజీ తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 103 వ జయంతి సందర్భంగా, విగ్రహ కమిటీ కార్యదర్శి, టిడిపి కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని మెయిన్ రోడ్డు, ప్రధాన పార్క్ పక్కన గల కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ మహనీయుడు చేసిన సేవలను గూర్చి కొనియాడి, ఆ మహనీయుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనం పాటించి,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎండి ఇలియాస్ పాషా, పల్లపాటి సుబ్రహ్మణ్యం, నాలి మాధవ, కట్టా దుర్గారావు, ఆళ్ల మాధవ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్, మరకాని సమత కీర్తి,గుమ్మడి విద్యాసాగర్, మాదివాడ వెంకట నరసింహారావు,కర్రెడ్ల సుశీల, లతీ ఫున్నీసాబేగం , లంకే శేషగిరిరావు, జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, వంపు గడల చౌదరి, బిజెపి నాయకులు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, కే శేషయ్య నాయుడు, బీసీ సంఘం నాయకుడు, కుక్కల వీర వెంకట సత్యనారాయణ, బ్రాహ్మణ సంఘం నాయకులు, వేమూరి రామకృష్ణారావు, మోపర్తి సుబ్రమణ్యం, వింజమూరి శివరాం, బ్రహ్మానందశాస్త్రి, లల్లా కుటుంబ శాస్త్రి, పి.వి .ఫణి కుమార్ , వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, సుందర్ రావు, ఎల్ఐసి నాయకులు, వేము కోటేశ్వరరావు, తదితరులతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు ,కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకులు దివంగత ఐజాక్ సేవలు ఆదర్శనీయం



**విజయవాడ పశ్చిమ జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సిపిఐ సీనియర్ నాయకులు దివంగత ఆర్ ఐ జాక్ సేవలు ఆదర్శనీయమని సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ 47వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం టిన్నర్ పేట సీఎస్ఐ చర్చి వద్ద ఐజాక్ 45వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ్మిన పోతురాజు ఉప్పలపాటి రామచంద్ర రాజు నాయకుల స్ఫూర్తితో టేనర్ పేట ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి, సిఎస్ఐ స్కూలు, ప్రాంత అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని అన్నారు. నగరపాలక సంస్థ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే, యువజన, శ్రామిక, మహిళ సంఘాల నిర్మాణానికి తోడ్పడ్డారని కోటేశ్వరరావు కొనియడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు డి వి రమణబాబు అధ్యక్షత వహించగా, సీనియర్ నాయకులు ఆర్ యాకోబ్, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, కొట్టు రమణారావు, ఆర్ ప్రభుదాస్ ఆహ్వానించారు. యాక్బాల్, కరోతి వెంకటేశ్వరరావు, పేరం వెంకటేశ్వరరావు, ప్రత్తిపాటి సోమేశ్వరరావు, సి.ఎస్.ఐ చర్చ్ పాస్టర్ డి దేవ స్వామి, చెవుల దేవదాసు, అల్లా బక్షు, ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్కే నజీర్, జి ఏసు, ఆర్ లక్ష్మణరావు, ఐజాక్ కుమార్తెలు విమలాదేవి, విజయ కుమారి, సలోమి, తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ నాయకుడికి జితేంద్రగౌడ్ నివాళి

**గుంతకల్లు జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుంతకల్లు పట్టణంలోని సీపీఐ సీనియర్ నాయకులు అబ్దుల్ వహాబ్ మృత దేహానికి బుధవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జగదీష్ కూడా వహాబ్ ఇంటికి వెళ్లి పార్టీ జెండాను మృతదేహానికి కప్పి నివాళులు అర్పించారు. వహాబ్ కార్మికులు సమస్యలపై ఎనలేని పోరాటాలు చేశారని జగదీష్ కొనియాడారు. ఆయనతో పాటు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు

■ రామచంద్ర ప్రసాద్ ను హత్య చేసిన మణికంఠ పై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలి ■ పోలీస్ ఉన్నతాధికారులకు సూచించిన పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ, జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాస్వా మ్యంలో హింసకు తావులేదు, ఏ స్థాయి వ్యక్తులైన శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాల్సిందే అని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పష్టం చేశారు . సుజనా చౌదరి ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. .పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురం చెరువు సెంటర్ కు చెందిన రామచంద్ర ప్రసాద్ ను కుమ్మరిపాలెం ప్రాంతానికి చెందిన శివ మణికంఠ గురువారం రాత్రి కృష్ణలంక స్టేషన్ పరిధిలో బృందావన్ కాలనీలో హత్య చేయడాన్నీ సుజనా చౌదరి తీవ్రంగా ఖండించారు.రామచంద్ర ప్రసాద్ ను హత్య చేసిన శివ మణికంఠ పై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరిసూచించారు.బాధిత రామచంద్ర ప్రసాద్ కుటుంబానికి అండగా నిలుస్తామని ఆ కుటుంబ సభ్యులకు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి భరోసా ఇచ్చారు.

## కన్యకా పరమేశ్వరి దేవస్థానం కు రిఫ్రిజిరేటర్ బహుకరణ!!!



**మచిలీపట్నం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శుక్రవారం కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు పూజా సామాగ్రి పాలు, పళ్ళు, పువ్వులు నిల్వ ఉంచుకునేందుకు ఫ్రిజ్ ను బహుకరించిన లంకిశెట్టి బాలాజి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో పూజా సామాగ్రిలో భాగమైన పూలు పళ్ళు పాలు నిల్వ ఉంచుకొనుటకు రిఫ్రిజిరేటర్ కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ కు సభ్యులకు అందజేశామని ముక్కోటి దేవతలు కొలువై ఉన్న ఈ దేవస్థానంలో అనునిత్యం పూజలు జరుగుతూ ఉంటాయని దేవస్థాన ప్రతినిధులు కోరికపై ఫ్రిజ్ ను బహుకరించామని తెలిపారు దేవస్థాన చైర్మన్ మాట్లాడుతూ దైవం మానవ రూపేనా అన్నట్టుగా బాలాజీ సేవలు నిరూపమానమని అడిగిన వెంటనే దేవస్థానానికి ఫ్రిజ్ ను బహూకరించారని బాలాజీ కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వేద పండితులతో ఆశీర్వచనం తో పాటు చిరుసత్కారం చేసామని తెలిపారు ఈ కార్యక్రమంలో గడ్డంరాజు,సామాకాంతారావుహయగ్రీవరావు, ఉడత్తు శ్రీనివాసరావు, గాదెవెంకట రమణ ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కు చింతాడ బ్రహ్మానంద రావు-శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం జూన్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):–** గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు టీడీపీ రాష్ట్ర అధ్యక్షురాలు గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు డాక్టర్ చింతాడ బ్రహ్మానంద రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు తల్లా శ్రీనివాసరావు దృష్టికి బీసీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు కు డాక్టర్ చింతాడ బ్రహ్మానంద రావు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర మంత్రివర్యులు, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి కలిసి కృషి చేద్దామని పేర్కొన్నారు. ఆంధ్రుల రాజధాని అమరావతి నిర్మాణానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం తన వంతు సాయం అందిస్తుందని బ్రహ్మానందరావు తెలిపారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**అనంతపురం జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భార్యపై అనుమానం తో భర్త ఉరేసుకున్న ఘటన అనంతపురం జిల్లాలో చోటు చేసుకుంది. గోరంట్ల మండలం పాల సముద్రానికి చెందిన నరసింహమూర్తి, సుగుణమ్మకు కొన్నేళ్ల క్రితం పెళ్లి కాగా వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా భార్య తరచూ ఫోన్ మాట్లాడటంపై భర్త నరసింహమూర్తి మందలించే వారు. ఈ క్రమంలో బుధవారం ఇంటి నుంచి వెళ్లిన భార్య రాత్రి వరకు తిరిగి రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన నరసింహా ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# పెద్దెల్లి మాతృమూర్తి దశదినకర్మలో కాంగ్రెస్ అగ్ర నాయకులు!!

## ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేత





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్ మాతృమూర్తి దశదినకర్మలో కాంగ్రెస్ అగ్ర నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు సోదరులు శ్రీనుబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, రామగుండం శాసనసభ్యులు సతీమణి మనాలి ఠాకూర్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ నాయకులు ప్రకాష్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి తన ఆత్మ శాంతించాలని ప్రార్థించారు.

# బిజెపి మండల కమిటీ కార్యవర్గ సమావేశం

## పలు అంశాలపై చర్చించిన బిజెపి నాయకులు






**చేజర్ల జూన్ 28 (వార్తాప్రభ)** మండలంలోని భారతీయం జనతా పార్టీ కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుండాల విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ మోర్చా పూర్తి కమిటీలను వేయడం జరిగింది. రాబోవు కాలంలో భారతీయజనతా పార్టీ బలోపేతం గురించి మరియు ఎన్డీఏ భాగస్వామి కూటమి అయిన తెలుగుదేశం పార్టీతో కలిసి ప్రజా సమస్యలపై మరియు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏవిధంగా ముందుకెళ్లాలి అనే విషయాలపై చర్చించడం జరిగినది. పై సమావేశంలో మండల భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య భాజపా కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అల్లంపాటి నారాయణ రెడ్డి మండల యువ మోర్చా అధ్యక్షులు మహేష్ నాయుడు మండల ప్రధాన కార్యదర్శులు కామంచి భద్రయ్య లాలి వెంకటయ్య మండల ఉపాధ్యక్షులు కుండ కోటిరెడ్డి మండల కార్యదర్శి తేల్ల ప్రతాపరెడ్డి మండల కిసాన్ మూర్చ అధ్యక్షులు పెంచలయ్య మండల పదాధికారులు మరియు గొల్లపల్లి బీజేపీ నాయకులు మీసాల నాగేశ్వరరావు కొమ్మల పెంచలయ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# సీపీఐ సీనియర్ నాయకురాలు మహిళా ఉద్యమ నేత రావి లక్ష్మమ్మ మృతి

■ లక్ష్మమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన సీపీఐ నాయకులు



**విజయవాడ పశ్చిమ జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీపీఐ సీనియర్ నాయకురాలు మహిళా ఉద్యమ నేత రావి లక్ష్మమ్మ(92) మృతిశుక్రవారం మధ్యాహ్నం చిట్టినగర్ ఫ్రైజర్ పేటలోని తన నివాసం వద్ద రావి లక్ష్మమ్మ తుది శ్వాస విడిచారు. నగర కమ్యూనిస్టు ఉద్యమ నేత తమ్మిన పోతరాజు స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీకి 1957 ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించి పార్టీ విస్తరణకు ప్రజా చైతన్యానికి ఎనలేని కృషి చేశారు. భర్త చిన్నారెడ్డి పార్టీ సభ్యులుగా పనిచేశారు. 67 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ కాలంలో మహిళలపై వివక్షత వ్యతిరేకంగా హక్కుల సాధనకై మహిళా సమైక్య నిర్వహించిన అనేక ఉద్యమాలలో భాగస్వాములై చురుకైన పాత్రహించి ఉద్యమ నిర్మాణానికి తోడ్పడ్డారు. ఆమె మరణ వార్త అందుకొన్న వెంటనే పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ఆమె నివాసం వద్ద ఉంచిన భౌతిక కాయంపై పార్టీ జెండా కప్పి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. లక్ష్మమ్మ కి నివాళులర్పించిన వారిలో సీనియర్ పార్టీ నాయకులు రెడ్డపొంగు యాకూబ్, కొరగంజి దుర్గాంబ, మోతుకూరి వెంకటేశ్వరరావు, ఎస్ వెంకటనారాయణ, పార్టీ నాయకులు తాడిపైడయ్య, పంచదార్ల దుర్గాంబ, మాజీ కార్పొరేటర్ డి వి రమణబాబు, తిప్పాబత్తుల వెంకటేశ్వరరావు, కరోతి వెంకటేశ్వరరావు, మోతుకూరి అరుణ్ కుమార్, మహిళా సమైక్య నాయకులు ఓర్సు భారతి, దుర్గాసి రమణమ్మ నివాళులర్పించారు. శనివారం ఉదయం 10 గంటలకు చిట్టినగర్ ఫ్రై జర్ పేట నివాసం వద్ద నుండి అంతిమయాత్ర నిర్వహించనున్నామని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

# సమస్యలపై వేగంగా స్పందించే కలెక్టర్ రావటం అదృష్టం.

■ రైతుల కోసం అడిగిన వెంటనే కలెక్టర్ షార్ట్ టెండర్ ద్వారా డ్రైనేజీ పనులు చేపట్టారు■ ప్రజలకు చట్టబద్ధమైన పారదర్శక పరిపాలన అందించాలి - శాసనసభ్యులు బుద్ధప్రసాద్ ■ సామాన్యులు సైతం నేరుగా ప్రభుత్వ కార్యాలయంలో పనులు చేయించుకునే పరిస్థితి రావాలి.



**అవనిగడ్డ: జూన్ 28(వార్తాప్రభ ప్రతినిధి)** సమస్యల పరిష్కారానికి వేగంగా స్పందించే కలెక్టర్ కృష్ణాజిల్లాకు రావటం జిల్లా ప్రజల అదృష్టం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డ రెవిన్యూ భవనంలో డీఆర్ఓ కే.చంద్రశేఖరరావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ, జేసీ గీతాంజలి శర్మ ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టరుకు ధన్యవాదములు తెలిపారు. అతివృష్టి, అనావృష్టి సమస్య, ప్రకృతి విపత్తుల సమస్య, గత ఐదేళ్లలో డ్రైనేజీల నిర్వహణ వైఫల్యంతో కొద్దిపాటి వర్షాలు కురిసినా రైతులకు కలిగిన అపార నష్టం దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలోని డ్రైనేజీల్లో తూటికాడ, గుర్రపుడెక్క సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టరును అడిగిన వెంటనే నిధులు కేటాయించి షార్ట్ టెండర్ ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియోజకవర్గ రైతుల తరపున ధన్యవాదములు తెలిపారు. గతంలో బీఆర్ మీనా ప్రత్యేక చొరవతో అవనిగడ్డ నియోజకవర్గంలో నలభై గ్రామాలను సంపూర్ణ అక్షరాస్యత గ్రామాలుగా తీర్చిదిద్దామని, సమాజంలో మార్పు తెచ్చే వినూత్న కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ అవనిగడ్డ నియోజకవర్గాన్ని వేదికగా ఎంచుకుంటే తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. నూతన ప్రభుత్వంలో అన్నీ శాఖల అధికారులు ప్రజలకు జవాబుదారి పాలన, పారదర్శక పాలన అందించాలని కోరారు. ఎమ్మెల్యే చెబితేనే పని చేస్తామనే పరిస్థితి రాకుండా సామాన్యుడు, అతి సామాన్యుడు కూడా ప్రభుత్వ కార్యాలయానికి వచ్చి నేరుగా పని చేయించుకునే పరిస్థితి రావాలన్నారు. ప్రకృతి వనరుల పరిరక్షణ అంశంలో గత ఐదేళ్లలో కొనసాగిన పరిస్థితి పునరావృతం కాకుండా ఇసుక, బుసక, మట్టి విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందన్నారు. ఇకనుండి పారదర్శక, చట్టబద్ధంగా పరిపాలన సాగాలన్నారు. గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో పనులు ఆపిన పరిస్థితి పునరావృతం చేయవద్దని, ప్రస్తుతం జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు కొనసాగించాలని, నిధులు మంజూరై ఉన్న అభివృద్ధి పనులకు టెండర్లు పిలవాలని కోరారు. జల జీవన్ మిషన్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లను పిలిచి పనులు పూర్తి చేయించాలని కోరారు. జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తమ అనుభవంతో తమ స్థాయిలోనే ప్రతి ఒక్క సమస్య పరిష్కారం చేయాలని, తమ పరిధిలో పరిష్కారం కాకపోతే తన దృష్టికి తేవాలన్నారు. కలెక్టర్ చెబితేనే పని చేస్తామనే పరిస్థితి ఉండకూడదన్నారు. ప్రతి శాఖలో చేపట్టిన పనుల పురోగతిపై నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఎప్పుడు అవసరమైనా ఖచ్చితమైన సమాచారం ఇచ్చేలా సంసిద్ధులుగా ఉండాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ శాఖ జిల్లా అధికారులు మాట్లాడుతూ బండికోళ్లలంక బ్యారేజ్ నిర్మాణానికి డీపీఆర్, నియోజకవర్గంలో ఏడు ఔట్ ఫాల్ స్లూయిజులు, పులిగడ్డ ఆక్విడెక్ట్ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మత్స్యశాఖ అధికారులు అవనిగడ్డలో తమకు ప్రత్యామ్నాయ భవనంలో కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. డ్వామా సమీక్షలో కరకట్టలు, చెరువులు, రహదారుల వెంట మొక్కలు నాటాలని ఎమ్మెల్యే సూచించారు. పంచాయతీరాజ్ సమీక్షలో పెండింగ్ గ్రామీణ రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడుతూ పనులు వేగవంతం చేయిస్తే నిధులు మంజూరు చేయిస్తానని స్పష్టం చేశారు. గృహ నిర్మాణ సమీక్షలో హౌసింగ్ కాలనీల్లో మౌళిక సౌకర్యాలపై అనుబంధ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారుల సమీక్షలో ఫిల్టర్ బెడ్స్ రిపేర్ చేయించాల్సిన ఆవశ్యకతను అధికారులు వివరించారు. వర్షాల పరిస్థితి అంచనా వేసుకొని ముందుచూపుతో అవసరమైన గ్రామాలకు తాగునీటి సరఫరాకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నూతన చెరువుల ఏర్పాటుకు అనువైన స్థలాలు ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, డీఈఓ తాహేరా సుల్తానా, అన్ని శాఖల జిల్లా, డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు. తొలుత కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# పౌరసరఫరాల వ్యవస్థపై నమ్మకం పెంచాలి


**- కాకినాడ పోర్ట్ కేంద్రంగా బియ్యం అక్రమ రవాణా**
**- 36,300 కోట్ల అప్పుల్లో రైతుకు1600 కోట్లు బకాయి**
**- మంత్రి నాదెండ్ల మనోహర్**



**కాకినాడ, జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధాన్యం కొనుగోలు వ్యవస్థపై రైతుల్లోను, పౌర సరఫరాల వ్యవస్థపై పేదల్లో భరోసా నమ్మకాలను నింపేందుకు సమన్వయం, అంకిత భావంతో పనిచేయాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను కోరారు. శుక్రవారం కాకినాడ జిల్లాలో జరిపిన తమ పర్యటనలో భాగంగా రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో పౌర సరఫరాలు, అనుబంధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా అమలౌతున్న కార్యక్రమాలను సమీక్షించి, ఆదేశాలు జారీ చేశారు. మంత్రితో పాటు రాష్ట్ర పౌర సరఫరాల కార్పోరేషన్ వైస్ చైర్మన్ జి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఈ సమావేశంలో పాల్గొన్నారు. తొలుత చేపట్టిన పౌర సరఫరాల శాఖ సమీక్షలో గత ఖరీఫ్ సీజన్లో నిర్వహించిన ధాన్యం సేకరణ, రబీలో సేకరణ ప్రగతిని జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో గత సీజనులో నమోదైన ఈ క్రాప్ బుకింగ్ శాతం, ధాన్యం సేకరణలో ఆర్బికేల వద్ద, మిల్లుల వద్ద రైతులు ఎదుర్కొన్న సమస్యల వివరాలను మంత్రి అధికారులను అడిగారు. ఆర్బికేల వద్ద గుర్తించిన తేమ శాతం కంటే మిల్లర్ల వద్ద తేమ శాతం ఎక్కువ రీడింగ్ రావడం వల్ల అదనంగా ధాన్యం ఇవ్వవలసి వచ్చి నష్టపోయామని, నాణ్యత లేని, కన్నాలు పడిన గోనె సంచులు సరఫరా చేసారని పలు చోట్ల రైతులు తెలిపినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. తేమ నిర్ధారణలో మోసపోయిన రైతుల నుండి ఫిర్యాదులు సేకరించాలని మంత్రి అధికారులను ఆదేశించి, రైతులను మోసగించిన మిల్లర్లపై చర్య గొంటామని తెలియజేశారు. రైతులకు నాణ్యమైన గోనె సంచులతో పాటు ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునేందుకు టార్పాలిన్లు సరఫరా చేస్తామని, రైతుల అవసరాలపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఉపయోగించుకునేందుకు ధాన్యం కల్లాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని మెట్ట ప్రాంత రైతులు వరికి బదులు లాభదాయకమైన వాణిజ్య పంటలు చేపట్టేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అలాగే పౌర సరఫరా వ్యవస్థ ద్వారా ఆరోగ్యదాయకమైన మిల్లెట్ ధాన్యాలను పంపిణీ చేసేందుకు యోచిస్తున్నామని, ఈ అవసరాల కనుగుణంగా రైతులలో అధిక ఆదాయాన్నిచ్చే చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని కోరారు. సిసిఆర్సి కార్డుల జారీ అంశంపై సమీక్షిస్తూ 2019 నాటికి జిల్లాలో కౌలు రైతుల శాతం 79 శాతంగా ఉండగా ప్రస్తుతం ఇది గణనీయంగా తగ్గిపోవడం పడిపోవడం పట్ల మంత్రి విస్మయాన్ని, అనుమానాలనూ వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర వహిస్తున్నది కౌలు రైతులేనని, వారి సంక్షేమం కోసం చట్టాల్లో అవసరమైన మార్పులను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. సమీక్షలో ప్రజాపంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు అంశాల్లో వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయలోపం పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసారు. పిడిఎస్ ద్వారా గోధుమ పిండి కొరకు కార్డుదారుల నుండి డిమాండు ఉన్నప్పటికీ, ఏప్రియల్ నెల నుండి అవసరమైన సరఫరా కోసం పౌర సరఫరా అధికారులు ఇండెంట్ చేయకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వెలిబుచ్చారు. సిఎస్ డిటిలు పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన నాణ్యమైన బియ్యం సక్రమంగా వినియోగిస్తున్నదీ లేనిదీ తప్పని సరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. పిడిఎస్ సరుకులను రవాణా చేసే వాహనాలపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమ తరలింపులను అరికట్టాలని ఆదేశించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు, కార్డుల విభజన కోసం ప్రజల నుండి అందిన ధరఖాస్తుల వివరాలను సమర్పించాలని, తీర ప్రాంతాలల్లోని మత్స్యకార కాలనీలలో నివసిస్తున్న కుటుంబాలకు అదనపు సరఫరాలు అందించేందుకు వీలుగా వినూత్న విధానాన్ని ప్రతిపాదించాలని కోరారు. పంపిణీ ప్రక్రియ నుండి వైదొలగిన యండియు ఆపరేటర్ల నుండి వాహనాలను స్వాధీనం చేసుకోవాలని ఆర్డిఓలను ఆదేశించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా రాష్ట్రంలోని 251 ఎంఎల్ఎస్ పాయింట్లలో తనిఖీలు నిర్వహించగా, 189 పాయింట్లలో నిల్వల వ్యత్యాసాలు కనుగొనడం జరిగిందని, అక్రమాలకు పాల్పడిన సప్లయిర్స్పై కేసులు పెట్టి బ్లాక్ లిస్ట్ చేసామని మంత్రి తెలిపారు. సమావేశంలో కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్బికేలలో చేరి అక్రమ ధాన్యం కొనుగోళ్లతో రైతులను మోసం చేసి దోచుకున్న ప్రయివేట్ వ్యక్తులపై చర్యలు చేపట్టాలని కోరారు. కాలువల ద్వారా పొలాలకు సక్రమంగా నీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాల్వ పూడికలను చేపట్టాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ విజ్ఞప్తి చేసారు. గత ఐదేళ్లుగా పౌరసరఫరా వ్యవస్థపై ఎటువంటి సమీక్ష లేక అక్రమాల పుట్టగా మారిందని, కష్టాలతో కునారిల్లిన రైతుల గోడు వినేనాధుడే కరువైయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ సమీక్షలో మంత్రి సూచించిన అంశాలను ఆయా శాఖల సమన్వయంతో అమలు చేస్తామని తెలియజేశారు.

# అప్రమత్తంగా ఉండండి, భారీ వర్షాలపై హోంమంత్రి అనిత సమీక్ష..

■ 8 జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితులపై ఆరా..■ వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం..■ ఏపీ ఎమర్జెన్సీ అలర్ట్ సెంటర్ ను స్వయంగా పరిశీలించిన మంత్రి అనిత.. ■ ఏపీ ఎమర్జెన్సీ అలర్ట్ సెంటర్ విధులను మంత్రి అనితకు వివరించిన అధికారులు.





**విజయవాడ పశ్చిమ జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ద్రోణి ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలోని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అధిక వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అలర్ట్ గా ఉండాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, సహాయక చర్యల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. ఐఎండి అంచనాల ప్రకారం నైరుతి రుతుపవనాల ప్రభావంతో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైయ్యే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గోదావరి, కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడూ వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ నెలలో ఇప్పటివరకు 12 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం, 9 జిల్లాల్లో అధికం, 5 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందన్నారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయంలోపు అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, కృష్ణా, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు నమోదైందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధిలో అత్యధికంగా 184 మి.మీ అతిభారీ వర్షపాతం నమోదైందన్నారు. తరచూ వరదలు సంభవించే నదీపరివాహక ప్రాంతాల్లో చెరువులు, వాగుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, సంభవించే వరదలపై కూడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**కలెక్టర్లు, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్..**

అధిక వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అనిత సమీక్షించారు. తుఫాను ప్రభావంతో నదీపరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వాగుల ద్వారా గోదావరి, వంశధార, నాగావళి తదితర నదుల్లోకి వరద నీరు చేరుతోందని అన్నారు. వర్షాలు, వరదలపై ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎల్లో అలర్ట్ జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు కలెక్టర్ శ్రీ ఎ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ.. వారం రోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయన్నారు. వర్షాలు, తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో దేవీపట్నం నదీపరివాహక ప్రాంతంలో వీఆర్వో, వీఆర్ఏలతో పాటు ఇతర అధికారులు అప్రమత్తమై ముందస్తు చర్యలు కూడా తీసుకున్నారని తెలిపారు. దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారని, సహాయక చర్యల నిమిత్తం గ్రీవెన్స్ సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్, శ్రీకాకుళం జిల్లా డీఆర్వోలు మాట్లాడుతూ.. అధిక వర్షాల నేపథ్యంలో అప్రమత్తమై ముందస్తు చర్యలు తీసుకున్నామని, ఎక్కడా కూడా ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి అనిత స్పందిస్తూ.. అధికారులు అలర్ట్ గా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ డైరెక్టర్ శ్రీ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ.. భారీ వర్షాల వల్ల సంభవించే పరిస్థితులపై అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ ప్రాంతాలైన నాసిక్, భద్రాచలం వంటి ప్రాంతాల్లో వర్షాలు, వరదల పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. గొట్టా బ్యారేజీ వంటి తదితర వరద ప్రభావిత ప్రాంతాల్లో తహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ఏపీ ఎమర్జెన్సీ అలర్ట్ సెంటర్ పరిశీలన..**

స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ను మంత్రి అనిత స్వయంగా పరిశీలించగా 24/7 వాతావరణాన్ని పర్యవేక్షించే విధానాన్ని అధికారులు మంత్రికి వివరించారు. వాతావరణ పరిశోధన విభాగాలలోని వివిధ అంశాలను తెలిపారు. అత్యవసర సహాయక చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. విపత్తుల సమయంలో నిరంతరం పర్యవేక్షిస్తూ అలర్ట్స్ పంపే విధానాన్ని అధికారులు మంత్రికి విశదీకరించారు. కామన్ అలెర్ట్ ప్రోటోకాల్ , ఏపీ అలెర్ట్ సెంటర్ ద్వారా ప్రజలకు హెచ్చరిక సందేశాలు ఏవిధంగా చేరుతాయో ప్రత్యక్షంగా చూపించారు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతిన్నప్పుడు వినియోగించే శాటిలైట్ ఫోన్స్, శాటిలైట్ బేస్డ్ మొబైల్ డేటా వాయిస్ టెర్మినల్ వాకీటాకీ, వి-శాట్ కమ్యూనికేషన్ వ్యవస్థల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా.. విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు, సిబ్బంది పనితీరును మంత్రి ప్రశంసించారుఅనంతరం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును మంత్రి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విపత్తుల నిర్వహణ శాఖ ఈడీ శ్రీ సి.నాగరాజు, సంస్థ అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జోన్ 28 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుభాష్ నగర్ ఉషోదయ టవర్స్ లో నివసించే సత్యనారాయణ కుమారుడు సుదీప్ గత కొన్నిరోజులుగా గుండె జబ్బుతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్ధిక స్థోమత లేకపోవటంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000 సీఎం సహాయనిధి – ఎల్వోసీ మంజూరి పత్రాలను సత్యనారాయణ కుటుంబ సభ్యులకు శుక్రవారం కొలన్ హన్మంత్ రెడ్డి చేతులమీదు గా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, మాజీ కౌన్సిలర్ రషీద్, సిద్దయ్య, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, గాదె వినోద్, ఎండీ రజాక్, అమెర్, దినేష్, సంపంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బొడ్రాయి (నాభి శిల) గ్రామదేవత పున ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం



**జగద్గిరిగుట్ట జూన్ 28 (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట మైసమ్మ నగర్ లో జూలై 26న శ్రీ బొడ్రాయి (నాభి శిల) గ్రామదేవత పున ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని శుక్రవారం బొడ్రాయి (నాభిశిల) పున ప్రతిష్ట మహోత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ నగర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బ్రహ్మానంద చారి, బీ బ్లాక్ అధ్యక్షులు పిల్లి ఆంజనేయులు, దారా ముఖేష్, రవీందర్ రెడ్డి, సంతోష్ అప్పా రెడ్డి,పాపిరెడ్డి, దేవయ్య, రాములు,నరేష్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదమ్ముల మధ్య భూ తగాదాలు



**తొర్రూర్. జూన్ 28(వార్తా ప్రభ)** తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో లింగాల మధు తండ్రి పేరు సోమయ్య వీరికి ఇద్దరు తల్లులు పెద్దతల్లి రాధమ్మ రెండవ తల్లి సోమలక్ష్మి పెద్ద తల్లి కొడుకు వెంకట నారాయణ గౌడ్ చిన్న తల్లి కొడుకులు లింగాల మధు, మధన ప్రసాద్, రమేష్ తల్లిదండ్రుల నుండి వారసత్వంగా వచ్చిన భూమిలో పెద్ద తల్లి కుమారుడైన లింగాల వెంకటనారాయణ గౌడ్ అనే వ్యక్తి చిన్న తల్లి కుమారుడైన లింగాల మధు భూమిలో ఉన్న హద్దు రాళ్లను తొలగించి దారి లేకుండా చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడైన లింగాల మధు తెలిపారు. ఈనెల 18వ తారీఖున సర్వేర్ ని తీసుకొచ్చి మధు తన భూమి నందు కానాపురం శివారు నుండి హద్దురాలను నిర్ణయిస్తే తన పెద్ద తల్లి కుమారుడైన లింగాల వెంకటనారాయణ గౌడ్, అక్రమంగా హద్దు రాళ్లను తొలగించి నిన్ను చంపుతారా అని బెదిరిస్తున్నాడని, మరుసటి రోజు గ్రామంలోని పెద్దమనుషుల సమక్షంలోకి వెంకటనారాయణ గౌడ్ పిలిపించి తన గల్ల పట్టుకొని నాన్న బూతులు తిడుతూ భూమి దగ్గరికి వస్తే నిన్ను చంపేస్తానని బెదిరించాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై మధు తొర్రూర్ పోలీస్ స్టేషన్లో వెంకటనారాయణ గౌడ్ పై ఫిర్యాదు చేయడం జరిగిందని విలేకరుల సమక్షంలో తెలియజేశారు. వెంకటనారాయణ గౌడ్ నుండి తనకు ప్రాణహాని ఉందని కావున స్థానిక ఎస్సై ఈ కేసు పై విచారణ చేపట్టి అతనిపై చర్య తీసుకొని నాకు న్యాయం చేయాలని లింగాల మధు కోరారు.

## మూలపాడులో డ్రెయినేజీ సమస్య పరిశీలన



**ఇబ్రహీంపట్నం, జూన్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):**- మూలపాడులో డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న అన్నారు. శుక్రవారం గ్రామంలో పర్యటించి గ్రామస్థులను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో గ్రామాల్లో సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, స్థానిక టీడీపీ నాయకులు గరికపాటి శివ, కాకి నాగరాజు, జొన్నలగడ్డ వాసు, గంజి ఏసుబాబు, జె.మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### -మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ -మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,





**జవహర్ నగర్,జూన్,28:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని గబ్బిలాల పేటలోఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జవహర్ నగర్మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్ ప్రజలు ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. హ్యాండ్ అండ్ హోప్ సంస్థ వారు అందిస్తున్న అన్ని సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీ ఆరోగ్య సమస్యలను తెలుసుకొని మీకు ఉచితంగా మందులను అందజేస్తారని అన్నారు. హ్యాండ్ అండ్ హోప్ సంస్థ యాజమాన్యానికి మరియు డాక్టర్. వైద్య సిబ్బందిని శాలువా కప్పి సన్మానించడం జరిగింది. మీ సంస్థ వారు ఇలాంటి కార్యక్రమాలు నగర ప్రజలకు అందించినందుకు అభినందనలు తెలుపుతూ మీరు ప్రజలకు చేస్తున్నటువంటి సేవలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, హ్యాండ్ అండ్ హోప్ సంస్థ వారు, డాక్టర్. మరియు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా వేతనాలు లేక బస్తీ దవాఖానా డాక్టర్ల ఆందోళన



**కీసర,నాగారం,జూన్,28:(వార్తా ప్రభ)**గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించటం లేదని రాష్ట్రం లోని బస్తీ దవాఖానా డాక్టర్లు శుక్రవారం రోజు కోఠి లోని వైద్య విధాన పరిషత్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని రాష్ట్రం లోని అన్ని బస్తీ దవాఖానాలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలైందన్నారు..వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని రాష్ట్రం లోని అన్ని బస్తీ దవాఖానాలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలైందన్నారు.గత ఆరు నెలలుగా వేతనాలు లేకపోవటం వలన తమ బతుకులు వీధిన పడే పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.కనీసం బస్తీ దవాఖానా లో పేదలకు మందులు అందుబాటులో ఉంచాలని ధర్నా నిర్వహించారు. నాగారం లోని 12 వ వార్డు బస్తీ దవాఖానా లో డాక్టర్ ను వెంటనే నియమించాలని ఈ రోజు కోఠి లోని డాక్టర్ల ధర్నా కు కీసర మండలం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, సంఘీభావం ప్రకటించారు. కనీసం బస్తీ దవాఖానా లో పేదలకు మందులు అందుబాటులో ఉంచాలని కోరారు.

## దివిసీమ ప్రాంత పర్యాటక అభివృద్ధికి కృషి- కలెక్టర్ డికె బాలాజీ.



**అవనిగడ్డ: జూన్ 28(వార్తాప్రభ ప్రతినిధి )**అవనిగడ్డ నియోజకవర్గంలో కలెక్టర్ డి .కె బాలాజీ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విస్తృత పర్యటన చేశారు. ముందుగా నాగాయలంకలో జల క్రీడల శిక్షణ కేంద్రం, ఫుడ్ కోర్టు పరిశీలించారు. ఈ సందర్భంగా జల క్రీడల కేంద్రం ప్రాధాన్యతను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కలెక్టర్ కు వివరించారు. జల క్రీడల్లో జాతీయ స్థాయి పతకాలు సాధించిన బాలికలను కలెక్టర్ ప్రశంసించారు. అనంతరంస్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమాలను పరిశీలించగాపదేళ్లుగా నిర్వహించిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్,డీఆర్కే ప్రసాద్ లు వివరించారు. తదుపరిఘంటసాల శయన బుద్ధ ప్రాజెక్టు, బౌద్ధ స్థూపంలను పరిశీలించారు. ఘంటసాల పర్యాటక అభివృద్ధికి శయన బుద్ధ ప్రాజెక్టు ప్రాధాన్యత వివరించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రాజెక్టు పనుల పూర్తికి సహకరించాలని కోరారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## మైలవరం గ్రామ పంచాయితీలో పాలకవర్గ సభ్యుల మధ్య వర్గపోరు

- నిధులు దుర్వినియోగం అవుతున్నా యంటూ ఆరోపిస్తున్న ఒక వర్గం సభ్యులు
- శుక్రవారం ఇరువు వర్గాల మధ్య ఉద్రిక్తతకు దారితీసిన వైనం
- కాంట్రాక్ట్ లేబర్ టెండర్ ను దక్కించుకున్న ప్రత్తిపాటి రాజేష్



. టెండర్ ఆమోద పత్రాన్ని రాజేష్ కి అందజేస్తున్న ఈవో రఫీ



.నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపణ చేస్తున్న చిట్టిబాబు


**మైలవరం:జూన్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం, మైలవరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల మధ్య వర్గపోరు నడుస్తోంది.గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయంటూ ఒక వర్గం సభ్యులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టు లేబర్స్ టెండర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన తీర్మానాన్ని ఆమోదించే నిమిత్తం గ్రామ సర్పంచ్ మంజు భార్గవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఈవో రఫీ శుక్రవారం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి హాజరైన సభ్యులలో కొంతమంది సభ్యులు కాంట్రాక్టు లేబర్స్ టెండర్ తీర్మానాన్ని ఏమోదించగా, కొంతమంది సభ్యులు వ్యతిరేకించారు. దీంతో తీర్మానాన్ని ఆమోదించిన సభ్యులు, వ్యతిరేకించిన సభ్యులు ఘర్షణ పడ్డారు. ఇరువర్గాల మధ్య ఉద్రిక్తతకు దారితీసింది. అయితే అత్యవసర సమావేశంలో ఎలాంటి చర్చ లేకుండానే గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ వారికి అనుకూలంగా ఉన్న మెజార్టీ సభ్యుల ఆమోదంతో టెండర్ దారుడు ప్రత్తిపాటి రాజేష్ పేరుతో తీర్మానం చేశారని గ్రామ పంచాయతీ 12వ వార్డు సభ్యుడు చిట్టిబాబు ఆరోపించారు. గ్రామ సర్పంచ్ కి లబ్ధి చేకూరే విధంగా 9 మంది కార్మికులు పనిచేయకపోయినా పని చేసినట్లుగా కొన్ని రోజులు మాస్టర్లు,మరికొన్ని రోజులు ఆబ్సెంట్ చూపిస్తున్నారని తెలిపాడు. గడచిన ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ వర్కర్స్, అవుట్ సోర్సింగ్ జీతాలు, యూనిఫామ్,సేఫ్టీ థింగ్స్ పంపిణీ లోనూ పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందని చిట్టి బాబు వెల్లడించాడు. గ్రామ సర్పంచ్ కి ఆర్థిక లబ్ధి చేకూర్చేందు కు గ్రామ పంచాయతీ ఈవో సహకరిస్తు న్నాడని చిట్టిబాబు ఆరోపించారు. గ్రామ పంచాయతీ నిధులు లక్షల్లో కైంకర్యం అవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఈవో, గ్రామ సర్పంచ్ లు కార్మికుల జీతాలపై రాజకీయం చేయకుండా పంచాయితీ కార్మికులకు ఇచ్చే వేతనాలలో అవినీతి లేకుండా చూడాలని చిట్టిబాబు కోరారు.

### కాంట్రాక్ట్ లేబర్ టెండర్ ను దక్కించుకున్న ప్రత్తిపాటి రాజేష్

మైలవరం గ్రామపంచాయతీ కాంట్రాక్టు లేబర్ టెండర్ ను ప్రత్తిపాటి రాజేష్ దక్కించుకున్నాడు. 6వ టెండర్ దారుడైన రాజేష్ 2024 -25 సంవత్సరా నికి సంబంధించి ఒక రోజుకి ఒక వ్యక్తికి రూ. 360 లు చొప్పున 72 మంది కార్మికులకు ఒక రోజుకి వేతనం రూ. 25,920 చొప్పున 01-07-2024 తేదీ నుంచి కొనసాగించేలా కాంట్రాక్టు లేబర్ టెండర్ ను సొంతం చేసుకున్నాడు. టెండర్ దాఖలు చేసిన ఆరుగురు టెండర్ దారులలో ఐదుగురు టెండర్ దారులు తమ టెండర్లను రద్దు చేసుకోవడంతో 6వ టెండర్ దారుడు ప్రత్తిపాటి రాజేష్ కి కాంట్రాక్టు లేబర్ టెండర్ ఇవ్వడం జరిగిందని సర్పంచ్ మంజు భార్గవి తెలిపారు

## జూమ్ యాప్ ద్వారా ఈవ్ టీజర్లకు కౌన్సిలింగ్!!

- స్త్రీలు, విద్యార్థునిల పట్ల మర్యాదగా ఉండాలి
- వేధిస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరిక




**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పోలీస్ కమిషనరేట్లో సీపీ ఎం.శ్రీనివాస్ ఆలోచన మేర ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో జూమ్ యాప్ ద్వారా ఈవ్ టీజర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నిపుణులు ఈవ్ టీజర్లకు ఈ సందర్భంగా పలు సూచనలను చేశారు. పురుషులు, ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ కూడదన్నారు. స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు షీ టీంలను సంప్రదించాలని, అత్యవసర సమయంలో డయల్ హండ్రెడ్ చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, సి.సి.ఆర్.బి. ఇన్ స్పెక్టర్, శ్రీరాంపూర్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ, పెద్దపల్లి షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఆకలితో అలమటించే వారి కోసం "మీల్స్ ఆన్ వీల్స్"!!

- పేదవాడి కడుపు నింపడమే మగువ లయన్స్ క్లబ్ సేవ
- ఆకలి కేకలు వినపడకుండా చేయడం ప్రధాన లక్ష్యం
- సోమారపు లావణ్య, రామగుండం మగువ లయన్స్ క్లబ్ చైర్ పర్సన్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 28 (వార్తాప్రభ ప్రతినిధి )**ఆకలితో అలమటించే వారి కోసం "మీల్స్ ఆన్ వీల్స్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరాలు తెలిపారు రామగుండం మగువ లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ సోమారపు లావణ్య. ఈ మేరకు శుక్రవారం బస్టాండ్, తదితర ప్రాంతాలలో సుమారు వందమందికి పైగా ఆకలితో అనుమతించే వారికి అన్నదానం చేశారు. తన చేతితో సేవకురాలిగా అన్నదానం చేసిన చైర్పర్సన్ లావణ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పేదవాడి కడుపు నింపడమే మగువ లయన్స్ క్లబ్ సేవ అని అన్నారు. ఈ సమాజంలో ఆకలి కేకలు వినపడకుండా చేయడం ప్రధాన లక్ష్యం అని అన్నారు. మీల్స్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమం 270వ రోజుకు చేరుకున్నది అని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ తానిపర్తి విజయ, ట్రెజరర్ శశికళ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బహుభాషా కోవిదుడు - ఆర్థిక సంస్కరణల ఆద్యుడు పీవీ!!

- దేశాన్ని చక్కదిద్దిన అత్యద్భుత రాజకీయ నేత పివి
- తిప్పారపు శ్రీనివాస్, గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**బహుభాషా కోవిదుడు – ఆర్థిక సంస్కరణల ఆద్యుడు పీవీ నర్సింహారావు అని కొనియాడారు గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో పీవీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు అధ్యక్షులు. ఈ సందర్భంగా అధ్యక్షులు తిప్పారపు మాట్లాడుతూ..... దేశాన్ని చక్కదిద్దిన అత్యద్భుత రాజకీయ నేత పివి అని గతాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ముద్దుబిడ్డ, మొట్టమొదటి తెలుగు తొలి ప్రధాని, ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయుడు, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలన్నారు. పివి జయంతి వేడుకల్లో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సి.సి రోడ్డు నిర్మాణ శంఖుస్థాపనలో జెడ్పీ చైర్మన్-సందీప్ రెడ్డి

**అడ్డగూడూరు: జూన్ 28 (వార్త ప్రభ)** మండలం చౌళ్లరామారం గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధుల నుండి కల్వర్టు,సి.సి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఈ కార్య క్రమంలో అడ్డగూడూరు జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి-అయోధ్య,ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఎంపిడీఓ పి.శంకరయ్య,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,పిఏసిఎస్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, చిర్రగూడూరు మాజీ సర్పంచ్ ఖమ్మంపాటి పరమేష్ గౌడ్,పోగుల నర్సిరెడ్డి,మందుల కిరణ్,తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత సమాజాన్ని నిర్మించాలి

● విద్యా వ్యవస్థలోని అన్ని వ్యవస్థలను ఒక గొడుగు కిందకు తీసుకురావాలి ● సిపిఎస్ ను రద్దు చేస్తూ సిపిఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి ● పంచాయతీరాజ్ పరిధిలోని పాఠశాలలను మండల జిల్లా పరిషత్ యాజమాన్యంలోకి,84 జీవో రద్దు చేసి నగర, మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలలను మున్సిపల్ యాజమాన్య పరిధిలోకి విలీనం చేయాలి. ● ఆర్టికల్ 21 ( ఎ) ప్రకారం సమాన విద్యను అందించే విధంగా చూడాలి ● పిఆర్సి ఫిట్మెంట్ 45 శాతం ప్రకటించాలి ● ఒకటవ తేదీన జీతాల పెన్షన్ల చెల్లింపు చట్టబద్ధం చేయాలి ● 117 జీవో రద్దు చేయాలి ● తెలుగు మాధ్యమం కొనసాగేలా చూడాలి ● యాజమాన్యం వారి పదోన్నతులు కల్పించాలి ● "తల్లికి వందనం"పథకమును ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మాత్రమే అన్వర్తింప చేయాలి ● +2 పాఠశాలలను ప్రజా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చాలి ● ఫోర్టో(ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్)

**విజయవాడ, జూన్ 28 (వార్తాప్రభ) :** అంతర్జాలంలో ఫోర్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ అంకాల కొండయ్య , రాష్ట్ర కో చైర్మన్ వెంకట రెడ్డి, అధికార ప్రతినిధులు బోనెల రమేష్, మాగంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నత సమాజాన్ని నిర్మించాలంటే విద్యా వ్యవస్థలోని అన్ని వ్యవస్థలను ఒక గొడుగు కిందకు తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సిపిఎస్ ను రద్దు చేస్తూ సిపిఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి న్నారు .పంచాయతీరాజ్ పరిధిలోని పాఠశాలలను మండల, జిల్లా పరిషత్ యాజమాన్యంలోకి,84 జీవో రద్దు చేసి నగర, మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలలను మున్సిపల్ యాజమాన్య పరిధిలోకి విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. "ఉద్యోగ, ఉపాధ్యాయ, ఒకటవ తేదీన జీతాల ,పెన్షన్ల చెల్లింపుకు చట్టబద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యా వ్యవస్థ నిర్వీర్యానికి కారణమైన 117 జీవో రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ వచ్చేవరకు యాజమాన్యం వారి పదోన్నతులు కల్పించాలని చెప్పారు. పాత పెన్షన్ విధానము పునరుద్ధరణ జరగాలని విజ్ఞప్తి చేశారు. కమిటీలతో కాలయాపన లేకుండా నేరుగా 12వ పి ఆర్ సి ని ప్రకటించాలన్నారు. పెండింగ్ బకాయిలన్నీ వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు జరగాలన్నారు. విద్యారంగంలోని పోస్టులను బోధనా రంగంలో వారిచే మాత్రమే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని చెప్పారు.కర్నూలు జిల్లాలో ఎన్నికల విధులకు హాజరు కాలేదని సస్పెండ్ కాబడిన వారిని వెంటనే రివొక్ చేయాలని అభ్యర్థించారు. కర్నూలు జిల్లాలో గొలగండ్ల ఉపాధ్యాయుని ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్య తీసుకోవాలని కోరారు."తల్లికి వందనం"పథకమును ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మాత్రమే అన్వర్తింపజేసి ప్రభుత్వ పాఠశాల పరిరక్షణకు తోడ్పడాలన్నారు.జాతీయ నూతన విద్యా విధానం మరియు విద్యాహక్కు చట్టం ప్రకారం ఒకటి నుండి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమం కొనసాగించాలని చెప్పారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు పి ఎస్.హెచ్ఎం పోస్టు ఉండాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల లేదా ఉన్నత పాఠశాల వీటిలో ఏదైనా విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా వివక్షత లేకుండా మూడు నుండి ఎనిమిదవ తరగతి వరకు పాఠశాల సహాయకుల (విషయ నిపుణుల)చేతనే బోధన కొనసాగించాలని తెలిపారు. విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్టు, వ్యాయామం ఉపాధ్యాయుని పోస్టు కచ్చితంగా ఉండేలా చూడాలని విశదీకరించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయునికి వారానికి 30 నుండి 32 బోధనా పిరేడ్లు వచ్చే విధంగా మాత్రమే చూడాలన్నారు.ప్రాథమిక పాఠశాలలో ఒక తరగతిలో విద్యార్థుల సంఖ్య 30 మించితే, 6 ,7 ,8 తరగతులకు సంబంధించి ఒక్కొక్క తరగతి నందు విద్యార్థుల సంఖ్య 35 మించితే, 9 ,10 తరగతిలో సంబంధించి ఒక్కో తరగతిలో విద్యార్థుల సంఖ్య 40 మించితే అదనపు సెక్షన్లను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని విశ్లేషించారు. ఉన్నత పాఠశాలలో ప్రతి ఐదు సెక్షన్లకు ఏడుగురు పాఠశాల సహాయకులు, ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలని సోదాహరించారు. పెరిగిన ప్రతి ఐదు సెక్షన్లకు పై విధంగా అదనంగా ఉపాధ్యాయులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పటిష్టమైన విద్య, నాణ్యమైన విద్యాబోధనకు ఉపాధ్యాయులకు అదనపు విధుల నుండి తప్పించాలని కోరారు.౦2 పాఠశాలలను" ప్రజా పరిషత్ జూనియర్ కళాశాలలుగా" మార్చాలన్నారు. ఈ కళాశాలల నందు 9 10 తరగతిలో బోధించేందుకు పీజీటీలుగా, 11,12 తరగతులు బోధించేందుకు జూనియర్ లెక్చరర్లు గా పదోన్నతి కల్పించాలని కల్పించాలని కోరారు. ప్రతి పాఠశాల సముదాయ పాఠశాలను ప్రజా పరిషత్ జూనియర్ కళాశాల మార్చాలన్నారు. ఆన్లైన్ శిక్షణకు స్వస్తి పలికి జిల్లాకొక ప్రత్యంతర శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పి నిరంతరం కొనసాగేలా చూడాలని చెప్పారు. జిల్లా కొక డైట్ కాలేజీ, హెచ్ ఎస్ ఇ ఎల్ టి సి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రవేట్ సెక్టార్ కి సంబంధించి జీవో నంబర్ 1 ను పటిష్టంగా అమలు పరచాలన్నారు.విద్యాబోధన సక్రమంగా జరుగుటకు పాఠశాల పనివేళల్ని మార్చాల్సిన ఆవశ్యకతను విశ్లేషిస్తూ ప్రాథమికపాఠశాలలు 9.15గంటలకు, ప్రాథమికోన్నత పాఠశాలలు 9.30 గంటలకు, ఉన్నతపాఠశాలలు 9.40 గంటలకు ప్రారంభించాలని కోరారు. అనేక పోస్టులు ఖాళీ ఉన్నందున సబ్జెక్టు టీచర్ల కోరుతూ ఉన్నందున డిఎస్సి నియామకం జరిగే వరకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాలలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలన్నారు. కేజీబీవీ సిఆర్టి లకు ఎంటిఎస్ అన్వర్తింపజేయాలని విన్నవించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వసంతరావు, శేష ఫణి , కేశసాని ప్రభాకర్ రావు, గోపాలప్ప, దొడ్డా ఉమామహేశ్వరరావు, కుమార్, అమర్నాథ్, ఆదిశేషయ్య, వేణుగోపాల్, ఏపీ సిపిఎస్ ఇఎ రామన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య కళాశాల విద్యార్థులకు ఎంఎల్ఏ అభినందనలు



**నర్సాపురం,జూన్ 28 (వార్తాప్రభ) :** ఇంటర్మీడియట్ పబ్లిక్ బెటర్మెంట్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన నరసాపురం శ్రీ సూర్య జూనియర్ కళాశాల విద్యార్థులను నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , సబ్ కలెక్టర్ అచ్యుత్ అంబరీష్ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థ లో పోటీ అనేది అనివార్యంగా మారిందనారు, విద్యార్థి నూతన విషయాల పట్ల అధ్యయనం చేస్తేనే ఉన్నత లక్ష్యాలు చేరుకోగలదని, శ్రీ సూర్య కళాశాల ఈ తరానికి అవసరమైన విద్యను అందించడంలో ముందుంటుందని వారు చెప్పారు. "నరసాపురం శ్రీ సూర్య విద్యా సంస్థలు, ఉన్నత లక్ష్యాలతో పనిచేస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు కృషి చేస్తున్నదని, విద్యార్థుల గెలిపే తమ గెలుపుగా భావించే విద్యా సంస్థ శ్రీ సూర్య " అని ఏం.ఎల్.ఏ. బొమ్మిడి నాయకర్ అభిప్రాయపడ్డారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో 400కు పైగా మార్కులు సాధించిన 90మంది విద్యార్థులను ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు.జూనియర్ ఏం.పి. సి .విభాగంలో అడబాల రోషిణి వెంకటలక్ష్మి, కందాల స్వప్న, పోలిశెట్టి లక్ష్మీ సాయి శ్రీ 465/470 మార్కులు సాధించి నరసాపురం టౌన్ ఫస్ట్ గా నిలిచారు. పోతా బత్తుల మానస తులసి, రావి వినయ లక్ష్మి 464/470 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ %ఢ% కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ , అకడమిక్ అడ్వైజర్ శ్రీ బోయి రామచంద్రారెడ్డి , డాక్టర్ ఫాజల్ , డాక్టర్ కె.జానకిరామ్ , డాక్టర్ ఎ .ఆర్.ఎస్.కుమార్ , కడలి త్రిమూర్తులు , టి. కృష్ణ గుప్తా , పి పుల్లారావు , ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జూలై 1తేదీన వికాసలో జాబ్ మేళా



**కాకినాడ,జూన్ 28 (వార్తాప్రభ) :** వికాస ఆధ్వర్యంలో జూలై 01వ తేదీ సోమవారం వికాస కార్యాలయం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాసా ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్మేళాలో భవి క్రియేషన్స్ ప్రై.లి. కంపెనీలో సోషల్ మీడియా మేనేజర్, సిఇఒ,వీడియో ఎడిటర్, గ్రాఫిక్ డిజైనర్, కాళీస్వరీ రిఫైనరీ, ఇండస్ట్రీ ప్రై.లి.లో టెక్నీషియన్, శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లి.లో సేల్స్ రిప్రెజెంటేటివ్, అసిస్టెంట్ మేనేజర్, బాలాజీ కెపిటల్లో ఫైనాన్షియల్ అడ్వయిజర్, టెలికాలర్స్, డేటా సోర్సింగ్ ఆఫీసర్, యాక్సిస్ బ్యాంక్ బిడిఇ, డెక్కన్ కెమికల్స్ ట్రైనీ ప్రొడక్షన్, కో-జెంట్ ఈ సర్వీసెస్ కంపెనీలో బిపిఒ (తెలుగు, ఇంగ్లీషు), రాక్మెన్ ఇండస్ట్రీస్ లి.లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆ ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి,ఇంటర్, ఐ.టి.ఐ,డిప్లొమో,డిగ్రీ, ఎంబిఎ ఉత్తీర్ణులైన 35 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12వేలు నుండి రూ.20వేలు వరకు జీతం,ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులందరూ జూలై 01వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్,కాకినాడ" వద్ద ఉదయం 9 గం.లకు సర్టిఫికెట్స్ నఖళ్ళుతో హాజరుకావలెను తెలిపారు.


## పల్లా శ్రీనివాస్ కు కాగిత అభినందనలు



**పెడన,జూన్ 28 (వార్తాప్రభ) :** టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాస్ కు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అభినందనలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా కాగిత ఆయన్ను కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

## గత వైసీపీ విధ్వంసక పాలనపై ఎదురొడ్డి పోరాడిన ధైర్యశాలి మండవ రమ్యకృష్ణ

● కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ● పెద్దఆవుటపల్లిలో ఘనంగా దివంగత ఉంగుటూరు తెలుగుమహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ అంత్యక్రియలు ● నివాళులు అర్పించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు



**గన్నవరం,జూన్ 28 (వార్తాప్రభ) :** మహారాష్ట్ర లోని షిరిడి లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉంగుటూరు మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ భౌతికకాయాన్ని ఆమె స్వగ్రామం పెద్దఆవుటపల్లి లోని స్వగృహానికి ఈరోజు ఉదయం కుటుంబసభ్యులు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆమె భౌతికకాయాన్ని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, గన్నవరం నియోజకవర్గ టిడిపి నేత యార్లగడ్డ సతీష్, రాష్ట్ర టిడిపి నాయకులు చిరుమామిళ్ళ సూర్యం, బచ్చుల సుబ్రహ్మణ్యం (బోసు), దొంతు చిన్నా, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మండల టిడిపి నాయకులు ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, దయాల రాజేశ్వరరావు, జాస్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర టిడిపి రైతు సంఘాల నేతలు గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, కొండేటి వెంకటేశ్వరరావు, గూడవల్లి నరసింహారావు, కలపాల కిరణ్, రాష్ట్ర తెలుగు మహిళా నేతలు మూల్పూరి సాయి కళ్యాణి, మండవ లక్ష్మీ, జిల్లా తెలుగుమహిళా నేతలు తలశిల స్వర్ణలత, పొదిలి లలిత, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, మండల తెలుగు మహిళా నేతలు నెక్కంటి శ్రీదేవి, చిక్కవరపు నాగమణి, గరికపాటి నాగలక్ష్మి తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు మండవ రమ్యకృష్ణ భౌతికకాయం పై తెలుగుదేశం పార్టీ జెండా ఉంచి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దఆవుటపల్లి నుండి కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుండి వచ్చిన మండవ రమ్యకృష్ణ గత వైసీపీ ప్రభుత్వంలో ఆమెపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బెదరకుండా, ఆమె చిన్న పిల్లల్ని సైతం కుటుంబానికి విడిచి వీరోచితంగా పోరాటం చేశారని, కృష్ణాజిల్లాలో, గన్నవరం నియోజకవర్గంలో, తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని తెలుగు మహిళలకు ఆదర్శంగా నిలిచారని, ఆమె మరణం గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చే యువ మహిళా కార్యకర్తలు, నిజాయితీగా, పట్టుదలతో పనిచేసి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తద్వారా గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తిరుపతి పర్యటనలో ఉన్న గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఉంగుటూరు మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ మృతి పట్ల ఆమె భర్త శ్రీకాంత్ తో ఫోన్ ద్వారా సంభాషించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు గారి అండదండలతో, నారా లోకేష్ గారి దశ దిశ నిర్దేశంతో మండవ రమ్యకృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున పూర్తి అండదండలు అందజేస్తామని భరోసా కల్పించారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని అంజనేయులు, మాజీ శాసనసభ్యులు డా?దాసరి వెంకట బాలవర్ధన్ రావు, గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు చలమలశెట్టి రమేష్, పొదిలి దుర్గారావు తదితరులు మండవ రమ్యకృష్ణ అంత్యక్రియల్లో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ హానోక్, మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, కొండేటి కొండలరావు, పుట్టా సురేష్, కోనేరు సందీప్, బోడపాటి రవికుమార్, బొప్పన హరికృష్ణ, గుజ్జర్లపూడి బాబూరావు, జూపల్లి సురేష్, సర్నాల బాలాజీ, వేగిరెడ్డి పాపారావు, మొవ్వ వెంకటేశ్వరరావు, బొమ్మసాని అరుణ, వడ్డిల్లి లక్ష్మి, బుస్సే సరిత, మల్లేశ్వరి, మోదుగుమూడి సత్యనారాయణ, పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, తాటిపాముల నాగయ్య, మండవ అన్వేష్, చీమలదండు రామకృష్ణ, షేక్ అబుల్యాజ్ బాష, తంగిరాల శ్రీనివాసరావు, బుస్సే నాగప్రసాద్, చలసాని శ్రీనివాసరావు, పాలడుగు మల్లికార్జునరావు, మొవ్వ వేణుగోపాల్, కొండపల్లి వెంకటేశ్వరరావు, కొల్లి బుజ్జి, ప్రభుదాస్, సొంగా సంతోష్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధునాతన డిజైన్లతో ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లు



**విశాఖపట్నం,జూన్ 28 (వార్తాప్రభ) :** అదనాతనమైన డిజైన్లతో ప్లాటినం ఆభరణాల శ్రేణి ప్లాటినం లవ్ బ్యాండ్లను అందుబాటులో తీసుకు వచ్చినట్టు ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ చెప్పారు. 95 శాతం స్వచ్ఛమైన అరుదైన ప్లాటినం, ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రేమకు అత్యుత్తమమైన చిహ్నంగా నిలుస్తాయన్నారు. 'మెటల్ ఆఫ్ లవ్' అని పిలవబడే ప్లాటినం, ప్రేమ ఐక్యత కు సంబంధించి యువ తరం యొక్క వివరణను నిర్వచించే కొత్త-యుగం విలువలతో ప్రతిధ్వనిస్తుందన్నారు. ఈ సీజన్‌లో, ప్లాటినం లవ్ బ్యాండ్‌లు హృదయాలను ఆకర్షిస్తాయని, ట్రెండ్‌లను సెట్ చేస్తున్నాయన్నారు. శాశ్వతమైన అందం , సాటిలేని మన్నికకు ప్రసిద్ధి చెందిన ప్లాటినం కలకాలం చక్కదనం సమకాలీన శైలిని కోరుకునే జంటల అవసరాలను తీరుస్తుందన్నారు. ప్లాటినమ్‌లో సెట్ చేయబడిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌ల విషయానికి వస్తే, 'త్రీ స్టోన్' లేదా 'ట్రినిటీ' రింగ్‌లు సన్నిహిత సంబంధాల కోసం రెండు రత్నాలను జత చేయడంతోపాటు ప్రముఖులు ఇష్టపడే 'టోయ్ ఎట్ మోయి' శైలి కూడా రత్నాలను ఎంచుకుంటున్నారన్నారు. వజ్రాలకు మించి, వివిధ కట్‌లు, రంగులు డిజైన్‌లను అన్వేషించడం కూడా ఇటీవలి కాలంలో నగరవాసులు చేస్తున్నారు.." అని అన్నారు.


## పేదల న్యాయవాదిగా పేరుందిన మాతంగి రామచంద్రరావు - బొల్లాపల్లి ఎంపీడీవో వేమూరి ఏంజెల్





**గుడివాడ ,జూన్ 28 (వార్తాప్రభ) :** పేదల న్యాయవాదిగా పేరుందిన మాతంగి రామచంద్రరావు మనమధ్యలేకపోవటం తీరనిలోటని బొల్లాపల్లి ఎంపీడీవో వేమూరి ఏంజెల్‌విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్‌జివో హుమ్‌లో ఏర్పాటు చేసిన సంస్కరణ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో వేమూరి మాట్లాడుతూ 40 సంవత్సరాలు సీనియర్ అడ్వకేట్‌గా పనిచేసిన రామచంద్రరావు(ఎం.ఆర్.సి) గ్రామీణ పేద ప్రజలకు న్యాయం అందించాలని వారి కేసులను ఎక్కుగా వాదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రకాష్‌బాబు, పరిరక్షణ ఐక్యవేదిక ఏలూరు జిల్లా కన్వీనర్ ఎల్.ఎస్.భాస్కరరావు, గవర్నమెంట్ పిపి కోరే మురళి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి హరునాద్, అసోసియేషన్ కార్యదర్శి ఎం.నటరాజ్, న్యాయవాదులు రాజేంద్రప్రసాద్, బొల్లవరపు అజయ్ బాబు పలువురు పెద్దలు శ్రీనివాసరావు, ఫ్రాన్సిస్, పాస్టర్లు స్టీవెన్, ఎం.డేవిడ్, ఫిలిప్స్, ఎల్ జోషి, తదితరులు పాలొన్నారు.

## ఏడ్చినా బరువు తగ్గుతారట..

VARTHAPRABHA HEALTH





వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు

బరువు తగ్గాలని అనుకుని ప్రయత్నాలు చేసి విసిగిపోయారా.. అయితే ఏడ్వండి.. అవును ఏడిస్తే బరువు తగ్గుతారట..పూర్తి వివరాలు తెలుసుకోండి.. ఏడిస్తే బాధ ఉంది అనుకుంటారు. అయితే, ఏడ్వడం వల్ల శరీరానికి మంచి జరుగుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. ఏడ్వడం వల్ల బరువు తగ్గుతారని వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజమెంత అంటే.. ఏడుపు కేలరీలు బర్న్ చేస్తాయి. రోజూ కాసేపు ఏడిస్తే కేలరీలు తగ్గుతాయట. ఎంతసేపు ఏడిస్తే ఎన్ని కేలరీలు బర్న్ అవుతాయో తెలుసుకోండి.

**ఎంతసేపు ఏడ్వాలి..** సాధారణంగా కేలరీలు బర్న్ అవ్వాలంటే కాసేపు స్విమ్మింగ్ చేస్తే బెటర్ అని అంటారు. దీంతో పాటు నవ్వినా కేలరీలు ఖర్చవుతాయని అంటారు. అదే విధంగా, ఏడ్చినప్పుడు దాదాపు మొత్తంలో కేలరీలు కరిగిపోతాయి. ఒక్క నిమిషం నవ్వితే దాదాపు 1.3కేలరీలు ఖర్చవుతాయి. ఏడ్చినప్పుడు కూడా అంతే. 10 నిమిషాలు పాటు ఏడిస్తే 10 నుంచి 13 కేలరీలు ఖర్చవుతాయి. దాని కోసం ఏడవాల్సిన అవసరం లేదు. కానీ, భావోద్వేగ ప్రభావం కారణంగా ఏడుపుని కంట్రోల్ చేయాల్సిన అవసరం లేదు.

**కేలరీలు బర్న్ చేసేందుకు..** వర్కౌట్ కాకుండా, కొన్ని అలవాట్ల కారణంగా కేలరీలు బర్న్ చేయడంలో సాయపడతాయి. టలు ఆడదరుష్కలంగా నీరు త్రాగడరగినంత నిద్రపోవడం ఆరోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం చక్కెర, కొవ్వు పదార్థాలు తగ్గించడం వీటి వల్ల కేలరీలను బర్న్ చేయొచ్చు..

**ఏడిస్తే లాభాలు..** ఏడ్చిన తర్వాత మనసుని కాస్తా మెరుగ్గా ఉంటుంది. మీరు పడుకున్నప్పుడు మీరు త్వరగా నిద్రపోతారు. మీ శరీరంలో కొన్ని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లతో పోరాడుతారు. మీ కంటి చూపు మెరుగుపడుతుంది. ఒత్తిడి స్థాయి తగ్గుతుంది. తద్వారా మీ శరీరం విముక్తి పొందుతుంది. మీ శరీరం మరింత శక్తివంతంగా మారతుంది.

**ప్రశాంతంగా ఉంటుంది...** ఏడిస్తే చర్మానికి కలిగే లాభాలు.. ప్రతి ఒక్కరూ కూడా ఏదో టైమ్‌లో ఏడుస్తారు. ఏడ్వడం శరీరానికి, మనసుకి మేలు చేస్తుంది. చర్మానికి ఎలాంటి ఉపయోగం ఉండదు.ఎక్కువసేపు ఏడిస్తే చర్మం పాడవుతుంది. డీహైడ్రేట్ అవుతుంది చికాకు తగ్గుతుంది కళ్ళు ఎర్రబడతాయి. ఏడ్చిన తర్వాత ముఖాన్ని అదే పనిగా క్లాత్, టిష్యూలతో తుడవొద్దు. దీని వల్ల చర్మానికి నష్టం జరుగుతంది. చల్లని నీటితో ముఖాన్ని కడుక్కోండి.

## వడలు నూనె ఎక్కువగా పీల్చకుండా ఉండేందుకు ఇలా చేయండి..





చాలా మంది పిండివంటల్ని ఇష్టంగా తింటారు. అందుకోసం సీజన్‌తో సంబంధం లేకుండా చేసుకుని తింటారు. అయితే, వీటిని వండేటప్పుడు నూనె తక్కువ పీల్చాలంటే ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో తెలుసుకోండి.పండుగలు వచ్చినప్పుడు చాలు. చాలా మంది పిండివంటల్ని చేసుకుని తింటారు. కొన్నిసార్లు మామూలుగా కూడా ఇంట్లోనూ చేస్తుంటారు. వడలు, గారెల వంటివి బ్రేక్‌ఫాస్ట్, స్నాక్స్‌లా చేసుకుని తింటారు. వీటిని వండేటప్పుడు ఎక్కువగా నూనె వేసి వండుతారు. అయితే, ఆ నూనె అవి ఎక్కువగా పీల్చుకుంటాయి. అలా స్నాక్స్ ఎక్కువగా నూనె పీల్చుకోవద్దంటే ఏ టిప్స్ ఫాలో అవ్వాలో తెలుసుకోండి.

**వడ పిండి..** వడలు చేసేటప్పుడు చాలా మంది వడలు మొత్తగా ఉండాలని పిండిని మెత్తగా చేస్తారు. కానీ, దీని వల్ల నూనె ఎక్కువగా పీల్చుకుంటాయి. అలా కాకుండా గట్టిగా రుబ్బితే గారెలు గట్టిగా వస్తాయి. అలా కాకుండా పిండిని నార్మల్‌గా మీడియం రేంజ్‌లో రుబ్బుకోవాలి.

**నూనెని వేడి చేయడం..** అదే విధంగా, నూనె ఎక్కువగా వేడిగా ఉన్నప్పుడే వడలు, గారెలు వేయాలి. తక్కువ వేడిగా ఉన్నప్పుడు వేస్తే అవి నూనెని ఎక్కువగా పీల్చుకుంటాయి. అంతేకాకుండా మంటను ఎప్పుడు ఆర్పేయొద్దు. ఎక్కువ మంటపెట్టి వడల్ని వేయించుకోవాలి. అయితే, నూనెని మరీ ఎక్కువగా వేడి చేయొద్దు. మీడియం కంటే వేడిగా ఉండాలి. మరీ ఎక్కువ వేడి అయితే గారెలు మాడిపోతాయి. లోపల పచ్చిగానే ఉంటాయి.

**టిష్యూ పేపర్..** గారెలు, వడలు, నూనెలో ఫ్రై చేసిన ఏ పదార్థాలనైనా అలానే తినకూడదు. టిష్యూ, బటర్ పేపర్, కిచెన్ టవల్ వేయాలి. అప్పుడే అందులోని నూనె తగ్గుతుంది. దీంతో ఎక్సెస్ ఆయిల్ ఆ పేపర్స్ పీల్చుకుంటాయి. హ్యాపీగా వడలు, గారెల్ని ఎంజాయ్ చేయొచ్చు.

# గుడివాడ టౌన్ లోని 36 వార్డుల పరిధిలో.. సమస్యల పరిష్కారానికి చర్యలు సిద్ధం చేయండి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- రోడ్లు,ఇతర సమస్యల పరిష్కారానికి అధికారులు అంచనాలు రూపొందించాలి..
- నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది. అభివృద్ధి పనుల నివేదికలను..
- ఎప్పటికప్పుడు పరిశీలిస్తా.

మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ,జూన్ 28 (వార్తాప్రభ) :** తన కార్యాలయంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. శుక్రవారం పురపాలక సంఘ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైన దృష్ట్యా.. డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులకు సూచించారు. వార్డుల వారీగా డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనుల నివేదికలను మున్సిపల్ ఏఈ లను అడిగి ఎమ్మెల్యే రాము తెలుసుకున్నారు. సిల్ట్ ను తరలించే వాహనాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చేసే కృషికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. డ్రైన్లలో ఇష్టం వచ్చినట్లు చెత్త వేయకుండా.. ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. గుడివాడ పట్టణంలో మెయిన్ రోడ్డుల అభివృద్ధికి అంచనాలు రూపొందించి సత్వరమే తనకు అందించాలని ఎమ్మెల్యే రాము అధికార యంత్రంగానికి చెప్పారు. 36 వార్డుల పరిధిలో రోడ్ల మరమ్మత్తులకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల మరమ్మతులకు 28వర్కులుగా టెండర్లు ఖరారు అయ్యాయని.. కొన్ని పనులు పూర్తి కాగ, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని కమిషనర్ సుబ్రహ్మణ్యం, అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. గుడివాడ పట్టణంలో ఏ వార్డులో పర్యటించిన రోడ్లకు మరమ్మత్తులు జరిగిన దాఖలాలు కనిపించడం లేదని.. రోడ్ల మరమ్మతుల పూర్తిస్థాయి నివేదికను అందించాలని అధికారులకు ఎమ్మెల్యే చెప్పారు. అలాగే 36 వార్డుల పరిధిలో రోడ్ల సమస్యలను గుర్తించాలని ఎమ్మెల్యే రాము అధికారులకు చెప్పడంతో.. సచివాలయ ఇమ్యూనిటీ కార్యదర్శులు, మున్సిపల్ ఏఈలతో క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత సోమవారం కల్లా రోడ్ల సమస్యపై పూర్తిస్థాయి నివేదిక అందిస్తామని కమిషనర్ సుబ్రమణ్యం ఎమ్మెల్యే రాముకు తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై కనీస దృష్టి పెట్టకపోవడం వల్లనే.. అధికారులతో తరచూ రివ్యూ సమావేశాలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను గుర్తిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి శాఖల వారీగా అంచనాలను పొందించాల్సిందిగా అధికారులకు స్పష్టం చేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో సంవత్సరాల తరబడి పట్టించుకోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని.. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులు తీసుకువచ్చే బాధ్యత నాదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ రివ్యూ సమావేశంలో మున్సిపల్ ఎం.ఈ విజయదుర్గ, డి.ఈ. ప్రవీణ్, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పురపాలక సంఘ ఏఈలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అతిసార నివారణపై అవగాహన



**కాకినాడ,జూన్ 28 (వార్తాప్రభ) :** కాకినాడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కొత్త కాకినాడ అంగన్వాడీ సెంటరులో స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ 2024 కార్యక్రమం నిర్వహించి అతిసార నివారణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ అర్బన్ సిడిపిఓ జ్యోతి పాల్గొని అతిసార నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తల్లులకు,పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సురక్షితమైన త్రాగునీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు.అదేవిధంగా చేతులను సబ్బు,నీటితో శుభ్రంగా కడుక్కోవాలన్నారు.ఎవరికైనా డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత ఆరోగ్య సిబ్బందిని లేదా అంగన్వాడీ సిబ్బందిని సంప్రదించి వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి అంగన్వాడీ కేంద్రం నుండి తాగునీటి నమూనాలు సేకరించడం జరిగిందని ప్రతి ఒక్కరు తాగునీటి పట్ల ప్రత్యేక సర్ధార్ తీసుకోవాలని అన్నారు. తాగునీరు కలుషితం జరిగిందని అనుమానం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దుమ్ములపేట సెక్టార్ సూపర్వైజర్ దయామణి,అంగన్వాడీ వర్కర్లు , ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బంది తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## జస్వంత్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమాల్లో అన్నదానం



**గుడివాడ,జూన్ 28 (వార్తాప్రభ) :** శుక్రవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో (బోయిన పోతురాజు -శ్రీమతి రాజేశ్వరి దేవి ల మనవడు) బోయిన సురేష్ శ్రీమతి భార్గవి దంపతుల కుమారుడు చి : జస్వంత్ యాదవ్ 14 వ పుట్టినరోజు సందర్భంగా స్థానికంగా ఉన్న శాంతి వృద్ధాశ్రమం మరియు కరుణా పీఠం వృద్ధాశ్రమం లలో అన్నదానం మరియు కూరగాయలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ టిడిపి సీనియర్ నాయకులు గుత్తా చంటి, ఆదిమాంధ్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొంగులేటి జయరాజు లు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్యపాలెం టిడిపి పార్టీ అధ్యక్షులు బ్రహ్మాజీ, మాకుల సత్యం, కంతేటి హరిబాబు, జాజుల తాతారావు, వెంకటేశ్వరావు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# గేమ్ చేంజర్ సినిమాపై కీలక అప్‌డేట్...త్వరలోనే షూటింగ్ కంప్లీట్..!



వార్తాప్రభ సినిమా..

ఆర్ఆర్ఆర్ సినిమాతో మెగాస్టార్ తనయుడు రామ్ చరణ్ గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. ఇక, ఈ సినిమా తర్వాత రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీకి శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇది పాన్ ఇండియా తరహాలో తెరకెక్కిస్తున్న చిత్రం. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై భారీ అంచనాలనే పెంచేసాయి. ఈ చిత్రాన్ని దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీలో నటి అంజలి, నటుడు శ్రీకాంత్, నవీన్ చంద్ర, ఎస్.జె.సూర్య పలు కీలకమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతాన్ని సమకూరుస్తున్నాడు. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో వేచిచూస్తున్నారు. అయితే, ఈ సినిమాపై దర్శకుడు ఓ కీలక అప్‌డేట్‌ను అందించారు. ఇటీవల 'భారతీయుడు2' ప్రమోషన్స్‌లో పాల్గొన్న శంకర్.. 'గేమ్ చేంజర్' షూటింగ్ అప్‌డేట్స్‌తో పాటు మూవీ రిలీజ్‌పై ఓ కీలక అప్‌డేట్ అందించారు. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయి ందని, ఇంకా పదిరోజుల షూట్ మాత్రమే బ్యాలెన్స్ ఉందని, తర్వలోనే మూవీ షూటింగ్ కంప్లీట్ అవుతుందని తెలిపారు.గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో వేచిచూస్తున్నారు. అయితే, ఈ సినిమాపై దర్శకుడు ఓ కీలక అప్‌డేట్‌ను అందించారు. ఇటీవల 'భారతీయుడు2' ప్రమోషన్స్‌లో పాల్గొన్న శంకర్.. 'గేమ్ చేంజర్' షూటింగ్ అప్‌డేట్స్‌తో పాటు మూవీ రిలీజ్‌పై ఓ కీలక అప్‌డేట్ అందించారు. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయిందని, ఇంకా పదిరోజుల షూట్ మాత్రమే బ్యాలెన్స్ ఉందని, తర్వలోనే మూవీ షూటింగ్ కంప్లీట్ అవుతుందని తెలిపారు. విలక్షణ నటుడు కమల్‌హాసన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'భారతీయుడు 2' చిత్రం రిలీజ్ కాగానే 'గేమ్ చేంజర్' వర్క్‌ను పూర్తి చేస్తామని దర్శకుడు శంకర్ ఈ సందర్భంగా చెప్పారు. ఇక, గేమ్ చేంజర్ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తయిన తర్వాత ఫైనల్ అవుట్‌పుట్ చూసి రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తామని ఆయన అన్నారు. ఈ సంవత్సరంలోనే గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన గేమ్‌ఛేంజర్ సినిమా విడుదల చేయడానికి ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. ఈ సినిమా రాజకీయ నేపథ్యంతో తెరకెక్కబోతున్న చిత్రం. ఇక, ఇందులో రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేయబోతున్నారు.

## 'కల్కి' కోసం ప్రభాస్ ఎంత తీసుకున్నాడో తెలుసా?



యంగ్ రెబల్‌స్టార్, డార్లింగ్ ప్రభాస్ 'కల్కి' సినిమా ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. పురాణాలకు సైన్స్‌ను ముడిపెట్టి దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ చిత్రం విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. అంతేకాదు.. చూసినవారంతా నాగ్ దర్శకత్వ ప్రతిభకు ఫిదా అవుతున్నారు. నటీనటుల నటన.. ముఖ్యంగా ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే నటన అందరికీ నచ్చింది. విడుదలకు ముందే ఎన్నో రికార్డులను సొంతం చేసుకున్న 'కల్కి' విడుదల తర్వాత కూడా తన హవాను కొనసాగిస్తూ దూసుకువెళుతోంది. దేశంలో నెంబర్ వన్ హీరోగా సినిమా సినిమాకు ప్రభాస్ పారితోషికం పెరుగుతూ వస్తోంది. బాహుబలి సినిమా తర్వాత వరుసగా మూడు సినిమాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. సాహో, రాధేశ్యామ్, ఆదిపురుష్ పరాజయం పొందినప్పటికీ క్రేజ్ మాత్రం ఎక్కడా తగ్గలేదు. బాహుబలి సినిమాకు కేవలం రూ.25 కోట్ల పారితోషికం తీసుకోగా ఫ్లాపైన ఆ మూడు సినిమాలకు దాదాపు ఒక్కో సినిమాకు రూ.100 కోట్లు అందుకున్నాడు. దేశవ్యాప్తంగా ప్రభాస్ ఒక్కడినే టాప్ హీరోగా ఏకగ్రీవంగా అందరూ ఆమోదించడంతో వీటి తర్వాత వచ్చిన సలార్ సినిమాకు రూ.120 కోట్లు అందుకున్నాడు. కల్కికి, ఈశ్వర్ కు రెమ్యునరేషన్ లో తేడా ఇదే కల్కి సినిమాకు రూ.150 కోట్లు తీసుకున్నాడు. సాహో, రాధేశ్యామ్, ఆదిపురుష్, సలార్, కల్కి చిత్రాలు దాదాపుగా రూ.1450 కోట్ల వ్యాపారం చేసి సంచలన రికార్డు నమోదు చేశాయి. పారితోషికంతోపాటు కొన్నిసార్లు లాభాల్లో వాటా కూడా డార్లింగ్ తీసుకుంటున్నాడు. కల్కి తర్వాత రాజాసాబ్, సందీప్ రెడ్డి చిత్రం, మారుతితో చేస్తున్న రాజాసాబ్, సలార్-2 చిత్రాలకు భారీస్థాయిలో వ్యాపారం జరగబోతోందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. తొలి చిత్రం ఈశ్వర్ కు కేవలం రూ.4 లక్షల పారితోషిం తీసుకున్న డార్లింగ్ 22 సంవత్సరాల వ్యవధిలోనే సినిమాకు రూ.150 కోట్ల పారితోషికం తీసుకునే స్థాయికి ఎదగడం అద్భుతమని సినీ ప్రియులంతా కొనియాడుతున్నారు

## ఐఫోన్ విసిరికొట్టి పుష్ప2 షూటింగ్ నుంచి వెళ్లిపోయిన దర్శకుడు సుకుమార్?



దేశవ్యాప్తంగా అత్యంత క్రేజ్ ఉండి, ఎప్పుడు వస్తుందా అని సినీ ప్రియులంతా ఉత్కంఠతో ఎదురుచూసే సినిమాల్లో పుష్ప2 ఒకటి. పుష్ప1 అనూహ్యంగా తెలుగుకు మించి బాలీవుడ్ లో ఘనవిజయం సాధించింది. దీంతో తెలుగులోకన్నా హిందీలోనే పుష్ప2పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్, రవిశంకర్, మోహన్ నిర్మిస్తున్నారు. రెండోభాగంపై భారీ అంచనాలుండటతో హీరో, నిర్మాత, దర్శకులు స్క్రిప్ట్ లో కొన్ని మార్పుచేర్పులు చేసి, బడ్జెట్ ను భారీగా పెంచి సినిమాను చేస్తున్నారు. కొన్ని సన్నివేశాల రీషూట్ ప్రతి సన్నివేశం బాగా రావాలనే తపనతో సుకుమార్ ఉన్నారు. ఆగస్టు 15న విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడటానికి ప్రధాన కారణం ఏమిటంటే సుకుమార్ పర్ఫెక్షన్ కోసం తపిస్తుండటమే. తాజాగా ఈ సినిమా షూటింగ్ లో ఓ సంఘటన చోటుచేసుకుంది. దర్శకుడు సుకుమార్ తన ఐఫోన్ ను సెట్ లో కోపంతో బలంగా విసిరికొట్టారు. అంతేకాదు.. అక్కడినుంచి వెళ్లిపోయారు కూడా. చాలా సన్నివేశాలు సరిగా రాలేదనే ఉద్దేశంతో ఆయన రీషూట్ చేస్తున్నారు. అందులో భాగంగానో కీలకమైన సన్నివేశం ఎన్నిసార్లు తీసినా సరిగా రావడంలేదు. నటులు సరిగా చేయడంలేదు.. రావడంలేదు అనేకన్నా నటులు సరిగా చేయడంలేదు. ఒకరు చేస్తే మరొకరు సరిగా చేయడంలేదు. అప్పటికే 40 టేకులు తీసుకున్నారు. అయినా నటులంతా అలాగే వ్యవహరిస్తుండటంతో సుకుమార్ కోపం కట్టలు తెంచుకొని ఫోన్ విసిరికొట్టి షూటింగ్ జరుగుతున్న ప్రదేశం నుంచి వెళ్లిపోయారు. ఈ వార్త ఆంగ్ల పత్రికలో వచ్చింది. దీంతో సామాజిక మాధ్యమాల్లో దీనికి సంబంధించిన వార్త వైరలవుతోంది. అంచనాలను అందుకోవాలనే ఉద్దేశంతో తాను ఎంతో కష్టపడుతున్నప్పటికీ నటులు మాత్రం సహకరించడంలేదనే ఉద్దేశంలో సుకుమార్ ఉన్నారు.

## భూ అధికృత చట్టాన్ని అమలు చేయాలి

- కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి రంగారావు






**గుడివాడ,జూన్ 28 (వార్తాప్రభ) :** వైఎస్సార్‌సిపి ప్రభుత్వం తెచ్చిన కౌలు రైతుల చట్టాన్ని రద్దు చేసి 2011 భూ అధికృత చట్టాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. గుడివాడ సుందరయ్య భవనంలో కౌలు రైతుల సంఘం జిల్లా సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు బివి శ్రీనివాసరావు ప్రారంభ ఉపన్యాసం ద్వారా వక్తలను వేదిక మీదికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా కౌలు రైతులను గుర్తించాలని, భూ యజమానుల సంతకంతో సంబంధం లేకుండా గ్రామ రెవిన్యూ అధికారులే కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులను ఇవ్వాలన్నారు. పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కౌలు రైతుల పేరుతోనే నమోదు చేయాలన్నారు. పంట రుణాలు, పంటల భీమా, పంట నష్టపరిమారాలు, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కులాలతో సంబంధం లేకుండా భూమి లేని ఓసి కౌలు రైతులకు కూడా భరోసా ఇవ్వాలని రంగారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణ సమావేశానికి ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామి, జిల్లా అధ్యక్షులు కె శివనాగేంద్ర, కౌలు రైతులు మట్లపూడి నాగమల్లేశ్వరరావు, లేళ్ళ రాంబాబు, కె శ్రీదేవి, పొదిలి వెంకటేశ్వరరావు, మాదాసు మురళీకృష్ణ, రమాదేవి, గోవర్ధన్ కృష్ణాజిల్లాలోని తదితర కౌలు రైతులు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఎన్.స్టడీ సర్కిల్ సదస్సు జయప్రదం చేయండి

**కాకినాడ,జూన్ 28 (వార్తాప్రభ) :** రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రతినెలా యుటిఎఫ్ హెూంలో జరిగే సదస్సు ఈనెల 29 వ తేదీ శనివారం సాయంత్రం జరుగుతుందని ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. "మందుల రంగంలో మార్పులు - ప్రజలపై ప్రభావం" అనే అంశంపై జరిగే ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.వి.కృష్ణయ్య ముఖ్య వక్తగా హాజరవుతారని తెలిపారు.ఈ సదస్సుకి అందరూ ఆహ్వానితులే అని గోవిందరాజులు ప్రకటనలో తెలిపారు.

## తక్షణమే నిధులు మంజూరు చేసి.. ప్రభుత్వం పంట కాలువలను బాగుచేయాలి : సిపిఎం శ్రేణులు



**గుడివాడ,జూన్ 28 (వార్తాప్రభ) :** శుక్రవారం సిపిఎం పార్టీగా ఆర్ సి పి రెడ్డి అట్లాగే దివి వెంకటేశ్వరావు కలిసి మోటూరు ఛానల్ని పంట కాలవలని పరిశీలించడం జరిగింది. పంటకాలలో వేస్టేజ్ వాటర్ వచ్చి పంటకాలవలో పడుతూ నీళ్లు ఉండే పరిస్థితి అట్లాగే ప్రధానంగా ఆ పంటకాలవలుకు ఉన్న డ్రాపు పరిస్థితి చూస్తే ఈరోజు తంటే పడిపోయేటట్టు ఆ డ్రాప్ ఉంది. ఏదో టెంపరరీ రిపేర్లు చేశారు.. ఈ ఐదు సంవత్సరాల రాష్ట్రంలో ఈ ఐదు సంవత్సరాల నుంచి పంట కాలవలు కానీ మురికి కాలువల మీద కానీ ప్రభుత్వం కేంద్రీకరించి ఇబ్బందులను తొలగించడానికి సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల ఈరోజు పంట కాలువలన్ని చెత్తాచెదారంతో నిండి ఉంది కాబట్టి ఆ కాలవే కాదు మన గుడివాడకి మెయిన్ గా మంచినీళ్ల వచ్చే కాలువ ఇది దొండపాడు వెళ్లే కాలువ ఆ కాలంలో కూడా చూస్తే అసలు గుర్రపు డెక్కతో నిండిపోయింది చెత్తాచెదారం అంతా కాలవలో పడేస్తున్నారు కిందకి వెళ్ళిన తర్వాత కొంతకాలం నీళ్లు పెట్టుకునే కాలవలో ఈ కాలవలో పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా రేపు రాబోయే రోజుల్లో అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి కూడా ఉంటుంది కాబట్టి గుడివాడ నియోజకవర్గంలో ఉన్న పంటకాలవలు అన్నింటిని తక్షణం రిపేర్ చేయాలి. ఈ రిపేర్ చేయాలంటే వాటికి నిధులు కేటాయించాలి ఇప్పుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి తక్షణం నిధులు కేటాయించి ఆ కాలంలో గుర్రపడేక్క అన్ని తొలగించడానికి కూడా చర్యలు వెంటనే చేపట్టాలని మేము సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.

## విద్యతో వ్యక్తిత్వ వికాసాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవచ్చు - వెలితోటి అనిల్ కుమార్




**పెదకూరపాడు,జూన్ 28 (వార్తాప్రభ) :** విద్యతో వ్యక్తిత్వ వికాసాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవచ్చని పుట్టిన రోజునాడు ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేసి తమ దాతత్వాన్ని చాటుకోవాలని జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ అన్నారు.జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పెద్దకూరపాడు మండల ంలోని రామాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కారంపూడి భాగ్యలక్ష్మి,రాజశేఖర్ దంపతుల కుమార్తె అలెక్స గ్రేస్ రెండవ పుట్టినరోజు సందర్భంగా అనవసరమైన ఆర్భాటాలకు తావివ్వకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసి జన్మదినాన్ని నిర్వహించుకోవడం హర్షించదగిన విషయమని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.జోష్ పినమ్మ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన అలెక్సా గ్రేస్ తండ్రి పిడుగురాళ్ల శాఖా గ్రంథాలయ ఇంచార్జ్ లైబ్రేరియన్ రాజశేఖర్,నాయనమ్మ ఎస్ డబ్ల్యు కాలేజ్ హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్ రాణిమ్మలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శీలమనేని సాంబశివరావు,జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబులు పాల్గొన్నారు.

## రామాలయంలో అన్నదానానికి కోయ సుధ ఆర్థిక సాయం




**మైలవరం,జూన్ 28 (వార్తాప్రభ) :** మండలంలోని టి.గన్నవరం గ్రామంలో వేంచేసియున్న రామాలయం లో అన్నదాన కార్యక్రమానికి మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ దాతలసహకారంతో ఆలయ కమిటీ సభ్యులకు రూ.30,000 లు విలువగల చెక్కును శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా కోయ సుధ మాట్లాడుతూ ఇప్పటికే ట్రస్ట్ ద్వారా చర్చి లకు, మసీదులకు,ఆలయాలకు అధిక మొత్తంలో అన్నదానాలకు, ఆలయ నిర్మాణాలకు విరాళాన్ని అందిచామని తెలిపారు.తమ ట్రస్ట్ ద్వారా సమాజానికి వేస్తున్న సేవలను గుర్తించి దాతలు సహకరిస్తున్నారని వారికి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటి ప్రెసిడెంట్ బండారు వెంకట్రావు, టి.గన్నవరం రైతులు పాల్గొన్నారు.


### పేరు మార్పు

తూము విజయకుమారి W/O కర్ర నాగ మల్లేశ్వరరావు,1/20, పాతేరు, మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.
తూము విజయకుమారి అనే నాకు కర్ర నాగ మల్లేశ్వరరావుతో వివాహం తర్వాత నాపేరు కర్ర విజయకుమారిగా మారింది. నా ఆధార్ కార్డులో కర్ర విజయకుమారిగా కూడా నమోదయ్యింది. తూము విజయకుమారి అయినా కర్ర విజయకుమారి అయినా నేనే అని తెలియజేస్తున్నాను. ఇకపై నన్ను కర్ర విజయకుమారిగా పిలవాలని తెలియజేస్తున్నాను.

ఇట్లు.,

కర్ర విజయకుమారి W/O కర్ర నాగమల్లేశ్వరరావు,1/20, పాతేరు, మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188